తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**

ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

6 జనవరి 2025

సంపుటి : 02

సంచిక : 202

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## సివిల్స్ అభ్యర్థులకు అండగా ఉంటాం

- సివిల్స్ లో తెలంగాణ వారే ఎక్కువగా ఉండాలి
- ఇప్పుడైతే బీహార్ నుంచి అధిక సంఖ్యలో ఉంటున్నారు
- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ఆదుకుంటుంది
- 20 మంది అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం
- ప్రజా భవన్ లో చెక్కులు అందించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో వసతి కూడా కల్పిస్తామన్న ఉప ముఖ్యమంత్రి భట్టి

సివిల్స్ లో తెలంగాణ వారే ఎక్కువగా ఉండాలి



హైదరాబాద్ తరంగాలు

రాష్ట్రం నుంచి సివిల్స్‌కు సిద్ధపడుతున్న అభ్యర్థులను ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మెయిన్స్‌కు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు రూ.ఒక లక్ష చొప్పున చెక్కులను సీఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

-మిగతా 3 లో



## ఛత్తీస్‌గఢ్‌లో పేలిన తూటా

- అబూజ్‌మడ్‌లో ఎన్‌కౌంటర్
- నలుగురు మావోయిస్టులు, ఒక జవాన్ మృతి

ఛత్తీస్‌గఢ్

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. అబూజ్‌మడ్ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు, ఒక జవాన్ మృతి చెందారు. చనిపోయిన మావోయిస్టుల వద్ద నుంచి పోలీసులు ఏకే-47 వంటి ఆటోమెటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

-మిగతా 3 లో



## విద్యకు ప్రాధాన్యత పెరిగేనా?

- 15 శాతం నిధులు కేటాయిస్తామన్న కాంగ్రెస్
- 7.31 శాతం నిధులతోనే సరిపెట్టిన ప్రభుత్వం
- వచ్చే బడ్జెట్‌లోనైనా హామీ నెరవేరుతుందా..?
- తక్కువ సమయంలో డీఎస్సీ ద్వారా టీచర్ల భర్తీ
- ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్
- సమీకృత గురుకులాలకు సర్కారు శ్రీకారం

హైదరాబాద్

విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్నది. విద్యారంగానికి 15 శాతం నిధులను కేటాయిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది.

-మిగతా 3 లో



## ఢిల్లీలో సంక్షేమం ఆగదు

నమో భారత్ ప్రారంభించిన అనంతరం సభలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ :

నమో భారత్ రైళ్లుగా పేర్కొనే రాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టిఎస్)లో ఢిల్లీ సెక్షన్ కారిడార్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించారు. 13 కిలోమీటర్లు పొడవైన ఈ సెక్షన్ న్యూఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ నుంచి ఉత్తరప్రదేశ్ లోని సాహిబాబాద్ వరకూ నిర్మించారు. నమో భారత్‌ను ప్రారంభించిన తరువాత

-మిగతా 3 లో

## రైతు భరోసాపై అన్నీ అబద్ధాలే

- ఏడాదిలో రూ.1.30 లక్షల కోట్లు అప్పు చేసిన రేవంత్ సర్కార్
- గ్రామాల్లో కాంగ్రెస్ నేతల్ని నిలదీయండి
- నేడు మండల, జిల్లా స్థాయిల్లో ఆందోళనలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి



హైదరాబాద్ తరంగాలు

రాష్ట్ర రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిట్టనిలువునా మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు (కేటీఆర్) అన్నారు. రైతు భరోసా పేరుతో సంవత్సరానికి రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి, ఇప్పుడు సవాలక్ష షరతులతో దాన్ని రూ.12వేలకే పరిమితం చేశారని విమర్శించారు. దీనికి నిరసనగా సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ కేడర్‌కు

-మిగతా 3 లో

## నేడు కేటీఆర్ విచారణ ఏసీబీ అస్త్రాలు సిద్ధం

హైదరాబాద్‌తరంగాలు

రాష్ట్రంలోనే సంచలనం రేపిన ఫార్ములా–ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో చోటు చేసుకున్న అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించటానికి ఏసీబీ తమ అస్త్రాలు సిద్ధం చేసుకున్నది. ఈ కేసుకు సంబంధించి సోమవారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో కేటీఆర్ మొదటి ప్రధాన నిందితుడిగా, సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్ రెండో నిందితుడిగా,

-మిగతా 3 లో



## 11 నుంచి స్కూళ్లు, కాలేజీలకు సంక్రాంతి సెలవులు

హైదరాబాద్ తరంగాలు

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు ఈనెల 11 నుంచి సంక్రాంతి పండుగ సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. అకడమిక్ క్యాలెండర్‌లో ఈనెల 13 నుంచి 17 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. అయితే ఈనెల 11న రెండో శనివారం, 12న ఆదివారం కావడంతో అదనంగా రెండు రోజులు సెలవులొచ్చాయి. దీంతో ఈనెల 11 నుంచి 17 వరకు ఏడురోజులపాటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 11 నుంచి 16 వరకు ఆరురోజులపాటు జూనియర్ కాలేజీలకు సంక్రాంతి సెలవుంటాయి. ఈనెల 18న పాఠశాలలు, 17న జూనియర్ కాలేజీల్లో తిరిగి తరగతులు ప్రారంభమవుతాయి.

-మిగతా 3 లో



# పరభాషను నేర్చుకోండి

**-మన భాషను గౌరవించాలి : ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి**
**- జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోవడం పట్ల ఆందోళన**




హైదరాబాద్‌తరంగాలు
పరభాషను నేర్చుకుంటూనే మన భాషను గౌరవించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలో ఆయన మాట్లాడారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం దివంగత ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలో పాల్గొనడం పట్ల సీఎం సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు అనీ, దేశ రాజకీయాల్లో ఎంతోమంది తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, కాకా, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు లాంటి వారు ఆనాడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర వహించారని గుర్తు చేశారు. రాజకీయం, సినీ, వాణిజ్య రంగాల్లో రాణించినా మన భాషను మరిచిపోవద్దని సూచించారు. తెలుగు భాషను గౌరవిస్తూ తమ ప్రభుత్వం జీవోలను తెలుగులో ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నదని తెలిపారు. వివిధ దేశాల్లో స్థిరపడిన తెలుగువారు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతికి సహకరించాలని కోరారు. తెలంగాణ రైజింగ్ నినాదంతో 2050 డెవలప్‌మెంట్ ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ, ఏపీ రెండు తెలుగు రాష్ట్రాలు ప్రపంచంతో పోటీపడేలా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. వివిధ దేశాలకు వెళ్లిన తెలుగువారంతా ఒకే వేదిక మీదకు రావడంపట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో అద్భుతమైన అంతర్జాతీయ సంస్థలున్నాయనీ, తెలుగు పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. "రాజీవ్‌గాంధీ ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి%% సాంకేతిక నైపుణ్యాన్ని అందించారు. ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు కంప్యూటర్ యుగాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఆ ఐటీ, సాంకేతిక నైపుణ్యం ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనకు అవకాశాలు కల్పిస్తోంది. ఆర్థికంగా ఉపయోగపడుతోంది. అందుకు కొనసాగింపుగా వైఎస్ఆర్ హయాంలో.. ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ, ఫార్మా రంగాల్లో పెట్టుబడులతో మరింత ముందుకు తీసుకెళ్లారు. తెలంగాణ ఆదాయంలో 65 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోంది. అందుకు కారణం ఆనాటి ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయాలు. దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్‌లో 35 శాతం మన హైదరాబాద్ నుంచి తెలుగువారే ఉత్పత్తి చేస్తున్నారంటే ఇది మనందరికీ గర్వకారణం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# రైతు భరోసా కోసం దరఖాస్తు అవసరం లేదు: భట్టి



హైదరాబాద్‌తరంగాలు
రైతు భరోసాపై సీఎం భట్టీ విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి నుంచి రైతు భరోసా అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదని భట్టి తెలిపారు. సాగుకు యోగ్యమైన భూమికి రైతు భరోసా ఇస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల్లో కేసీఆర్ ముంచినా సరిదిద్దుకుంటూ పోతున్నామని, రైతు భరోసా కింద రూ.12 వేలు ఇస్తామన్నారు. భూమి లేని రైతు గురించి ఎప్పుడైనా కేటీఆర్ ఆలోచన చేశారా?.. భూమి లేని రైతుకి మేము రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ వెంచర్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాలని కేటీఆర్ అంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా ఇవ్వమని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు.

# తమిళనాడు సీఎం కావాలన్నదే నా కోరిక: త్రిష



హైదరాబాద్‌తరంగాలు
రెండు దశాబ్దాలుగా సినీ రంగంలో రాణిస్తున్న హీరోయిన్ త్రిష కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి కావాలన్నదే తన కోరిక అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. సామాజిక సమస్యలపై పోరాటంతో పాటు ప్రజా సేవ చేయాలని ఉందంటూ రాజకీయాలపై తన ఆసక్తిని బయటపెట్టారు. ఈమె వ్యాఖ్యలు సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారాయి. తమిళనాట సినీ స్టార్లు ఎంజీఆర్, జయలలిత సీఎంలుగా పనిచేసిన విషయం తెలిసిందే.

# ఒక్క ఏడాదిలో 55 వేల 143 ఉద్యోగాలు: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్‌తరంగాలు
మార్చి 31 లోపల 563 నియామకాలు పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇది సాధ్యం కాలేదని, తమ ప్రభుత్వం నిబద్ధతతో అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నియామకాలు జరుపుతోందని అన్నారు. ప్రగతి భవన్ లో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం స్కీంను సీఎం ప్రారంభించారు. ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నియామకాల సమస్యపైన నడిచిందని, అలాంటి తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఏడాదిలో విజయవంతంగా 55 వేల 143 ఉద్యోగాలు నియమించడం జరిగిందని అన్నారు. మొదటి సంవత్సరంలో ఇన్ని ఉద్యోగాలు నియమించడం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే మొదటి సారి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సివిల్స్ లో ఎక్కువ మంది ఎంపిక కావాలనేది తమ లక్ష్యమని, అందుకోసం అభ్యర్థులను అన్ని విధాల ప్రోత్సహిస్తామని అన్నారు. వెనుక బడిన బీహార్ రాష్ట్రం నుంచి సివిల్స్ ఉద్యోగులు అధికంగా ఉన్నపుడు.. తెలంగాణ నుంచి ఎందుకు ఉండకూడదని సీఎం రేవంత్ అన్నారు. అక్కడ ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లనే సాధ్యమయిందని అన్నారు. తమ ప్రభుత్వం కూడా సివిల్స్ లాంటి ఉద్యోగాలలో తెలంగాణ నుంచి ఎక్కువ మందిని ఎంపిక అయ్యే విధంగా కృషి చేస్తుందని అన్నారు. అందుకే అభ్యర్థులను ప్రోత్సహించేందుకు నగదు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఎంపికైన అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని సింగరేణి తరఫున ఇద్దామని డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్గ ముందుకు వచ్చారని గుర్తు చేశారు. ఇది ఆర్థిక సహాయం అనేకంటే.. అభ్యర్థుల విజయాలకు ప్రోత్సాహకంగా భావించాలని కోరారు. అభ్యర్థులు సివిల్స్ కు సెలెక్ట్ అయ్యి తెలంగాణ రాష్ట్రానికి సేవలు చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రిపేర్ అవుతున్న, ఎంపికైన అభ్యర్థులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని.. అందరినీ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

# ప్రియాంక గాంధీపై బిధూరి నోటి దురుసు

**-కాంగ్రెస్ నేతల ఖండన**



న్యూఢిల్లీ తరంగాలు
కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీపై అనుచితమైన, అసభ్య వ్యాఖ్యలు చేసి సీనియర్ బిజెపి నేత, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థి రమేష్ బిధూరి మరో వివాదానికి తెర తీశారు. కల్కాజి నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమేష్ తాను గెలుపొందితే ప్రియాంక గాంధీ బుగ్గల్లా కల్కాజీ నియోజకవర్గంలోని రహదారులను సాఫీగా వుండేలా అభివృద్ధిపరుస్తానంటూ నోరు పారేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కాగా దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. రమేష్ బిధూరిపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కల్కాజీ నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అల్కా లాంబా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకెప్పుడూ అలవాటైన అసభ్యకరమైన భాషలో మరోసారి మహిళలను అవమానించారంటూ బిధూరిని తీవ్రంగా విమర్శించారు. మహిళలను గౌరవించని, సభా మర్యాద పాటించని అటువంటి వ్యక్తిని కల్కాజీ ప్రజలు ఎన్నుకుంటారా అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన రమేష్ బిధూరి తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తమ వైఖరి ఏమిటో సీనియర్ బిజెపి నేతలు చెప్పాలన్నారు. లాంబా నేతృత్వంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు బిధూరి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. శనివారం కల్కాజి నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ బిధూరి ఈ వ్యాఖ్యలు చేశారు. దక్షిణ ఢిల్లీ నుండి రెండుసార్లు లోక్‌సభ ఎంపిగా, తుగ్లక్‌బాద్ నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎంఎల్‌గా గెలిచిన బిధూరి ఇటువంటి వ్యాఖ్యలతో వివాదాలు సృష్టించడం కొత్తేమీ కాదు. గతేడాది ప్రారంభంలో లోక్‌సభలో మాట్లాడుతూ బిఎస్‌పి ఎంపి డానిష్ అలీని లక్ష్యంగా చేసుకుని అభ్యంతరకరమైన రీతిలో మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలకు సర్వత్రా ఖండనలు వెల్లువెత్తాయి. ఆయన ప్రవర్తనపై లోక్‌సభా హక్కుల కమిటీకి కూడా నివేదించారు.ాంగ్రెస్ నేత సుప్రియా శ్రినెట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలు సిగ్గుచేటని విమర్శించారు. మహిళా వ్యతిరేక మనస్తత్వాన్ని, ఆలోచనా ధోరణిని బిజెపి కలిగి వుందన్నారు. మహిళల పట్ల ఆయన ధోరణి ఎలా వుంటుందో ఈ మాటలతో తెలుస్తోందన్నారు. సభలో తన సహచర ఎంపి పట్లనే ఇంత అసభ్యకరమైన భాష ఉపయోగించే వ్యక్తి నుండి ఇంకా ఏం ఆశించగలమని ప్రశ్నించారు. బిజెపి నిజమైన వైఖరి ఇదేనని ఆమె విమర్శించారు. ఆప్ ఎంపి సంజరు సింంగ్ కూడా బిధూరి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి బిజెపి నాయకత్వంలో ఢిల్లీ మహిళలు సురక్షితంగా వుండగలరా అని ప్రశ్నించారు. 'ఆయన బిజెపి అభ్యర్థి, ఆయన భాష ఎలా వుందో వినండి,, మహిళలకు ఆ పార్టీ ఇచ్చే గౌరవం ఇలానే వుంటుంది. ఇటువంటి నేతల చేతుల్లో ఢిల్లీ మహిళల గౌరవం భద్రంగా వుంటుంని విశ్వసించగలమా? అని సింగ్ ప్రశ్నించారు.

# ఇమ్మిగ్రేషన్‌పై రాజుకుంటున్న వివాదం

**- హెచ్-1బీ వీసాల జారీపై ఆంక్షలు ఉండొచ్చని అనుమానాలు**
**- పొంచివున్న 'మాగా' మూవ్‌మెంట్ ముప్పు**
**- అంతుచిక్కని ట్రంప్ ఆంతర్యం**



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టేందుకు సన్నాహాలు కొనసాగుతున్న తరుణంలో ఇమ్మిగ్రేషన్‌పై వివాదం రాజుకుంటోంది. హెచ్-1బీ వీసాలపై వాడిగా, వేడిగా రాజకీయ చర్చ నడుస్తోంది. విదేశీ నిపుణులను తాత్కాలిక ప్రాతిపదికపై నియమించుకునేందుకు యాజమాన్యాలను అనుమతించేదే ఈ హెచ్-1బీ వీసా కేటగిరీ. 'ది న్యూయార్క్ పోస్ట్' పత్రికకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో ట్రంప్ హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని సమర్థించారు. తాను ఎప్పుడూ వీసాలను ఇష్టపడతానని, వాటిపై తనకు నమ్మకం ఉన్నదని ఆయన చెప్పుకొచ్చారు. అయినప్పటికీ గందరగోళ సంకేతాలు వస్తూనే ఉన్నాయి.

**భారతీయులే అధికం**

గత నాలుగు సంవత్సరాల కాలంలో అమెరికాలో అత్యధిక వేతనాలు అందుకుంటున్న హెచ్-1బీ దరఖాస్తుదారుల్లో 78 శాతానికి పైగా భారతీయులే. వారి ప్రతిపాదిత వార్షిక వేతనం పది లక్షల డాలర్లు దాటుతోంది. ఈ విధంగా అత్యధిక వేతనాలు పొందుతున్న భారతీయుల్లో 25 శాతం మంది మహిళలు ఉన్నారు. మన దేశానికి చెందిన హెచ్-1బీ దరఖాస్తుదారుల్లో 65 శాతం మందిని అమెరికాలోని చిన్న కంపెనీలు స్పాన్సర్ చేస్తున్నాయి. అమెరికా కంపెనీలు స్పాన్సర్ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు మన దేశంలోని కంపెనీలు స్పాన్సర్ చేస్తున్న విదేశీయుల కంటే అధిక వేతనాలు వస్తున్నాయి. అందుకే అమెరికాలో ఉద్యోగాల కోసం యువత పరుగులు పెడుతోంది.

**హెచ్-1బీ వీసా అంటే ?**

అసలు హెచ్-1బీ వీసా అంటే ఏమిటి? వృత్తిపరమైన నైపుణ్యం కలిగిన విదేశీయులను ఆ నిపుణత అవసరమైన ఉద్యోగాల్లో తాత్కాలికంగా నియమించుకునేందుకు హెచ్-1బీ నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలు అనుమతిస్తాయి. నిర్దిష్ట విభాగంలో బ్యాచ్‌లర్ లేదా హయ్యర్ డిగ్రీ ఉన్న వారు ఈ వీసాలు పొందేందుకు అర్హులు. హెచ్-1బీ కార్యక్రమాన్ని అమెరికా ప్రతినిధి సభ 1990లో ప్రారంభించింది. ప్రారంభంలో దీని కింద ఆర్థిక సంవత్సరంలో 65,000 మందికి అవకాశం లభించేది. 2004 నుండి దానిని 85,000కు పెంచారు. ఇందులో 20,000 వీసాలు అమెరికా యూనివర్సిటీల నుండి మాస్టర్ డిగ్రీలు చేసిన లేదా అధిక విద్యార్హతలు పొందిన వారికి రిజర్వ్ చేశారు.

# సివిల్స్ అభ్యర్థులకు అండగా ఉంటాం..

(మొదటి తరువాయి)

సివిల్స్‌కు ప్రస్తుతం బీహార్ నుంచి ఎక్కువ మంది ఎంపికవుతున్నారని చెప్పారు. మన రాష్ట్రం నుంచి ఎక్కువ మంది ఎంపికయ్యారని చెప్పుకునే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అందుకే వారికి రూ.ఒక లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నామనీ, దీన్ని సాయంగా కాకుండా ప్రోత్సాహంగా భావించాలని కోరారు. సివిల్స్‌లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతి ఒక్కరూ ఎంపిక కావాలని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టంతో పాటు అంకితభావం ఉంటే విజయం వరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది మార్చి 31లోగా 563 గ్రూప్ 1 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పదేళ్లు ఉద్యోగాల భర్తీలేక నిరుద్యోగులు నష్టపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశానికే తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలిచేలా మొదటి ఏడాదిలోనే 55,143 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్టు ఆయన గుర్తుచేశారు. 14 ఏళ్లుగా గ్రూప్ 1 పరీక్ష నిర్వహించకుంటే, అన్ని అడ్డంకులను, కుట్రలను అధిగమించి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ సివిల్ ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులు తుది పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇంటర్వ్యూ సమయంలో ఢిల్లీలో వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువతను సివిల్స్ వైపు మళ్లించేందుకే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సింగరేణి పక్షాన ప్రత్యేక కార్యక్రమం తీసుకున్నట్టు తెలిపారు. అందివచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సింగరేణిని దేశవ్యాప్తంగా విస్తరిస్తామని భట్టి తెలిపారు. సింగరేణి ప్రాంతంలో గనులు తవ్వి వదిలివేసిన ప్రాంతాలు, ఖాళీగా ఉన్న స్థలాల్లో సోలార్, పంప్‌డ్ స్టోరేజ్ వంటి పద్ధతుల్లో గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ పవర్ వైపు మళ్లుతూ బొగ్గుపై ఆధారపడే పరిస్థితి తగ్గుతున్న నేపథ్యంలో గనులు మూతపడే అవకాశముందని భట్టి తెలిపారు. ఈ నేపథ్యంలో ముందుచూపుతో సింగరేణిని మైనింగ్ రంగంలో దేశంలో విస్తరించే ఆలోచనలో ప్రభుత్వముందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిపుణులను ఆహ్వానించి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్టు చెప్పారు. లిథియం, గ్రానైట్ తదితర గనుల తవ్వకాల వైపు సింగరేణిని తీర్చదిద్దబోతున్నట్టు వివరించారు. గత పాలకులు వారి వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు వాడుకుంటే తాము సింగరేణిని ప్రసిద్ధ సంస్థగా నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్మికుల పిల్లల విద్య కోసం రూ.200 కోట్లకు తగ్గకుండా ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నట్టు తెలిపారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.ఒక కోటి రూపాయలకు పైగా ఉచిత ప్రమాద బీమా అందిస్తున్నామని చెప్పారు. సింగరేణిని కార్మికులు తమ సంస్థ అనుకుంటే మంచి ఫలితాలు సాధిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సీఎండీ బలరాం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రాధాన్యత పెరిగేనా?

(మొదటి తరువాయి)

కానీ ఆచరణలో మాత్రం 2024-25లో బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21,292 (7.31 శాతం) కోట్లు మాత్రమే కేటాయించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యకు రూ.21,389 (7.75 శాతం) కోట్లు ప్రతిపాదించింది. అంటే బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం 0.44 శాతం నిధులను తగ్గించడం గమనార్హం. అంకెల్లో చూసినా బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.97 కోట్లు తగ్గించింది. 2023-24 బడ్జెట్‌లో విద్యకు రూ.19,051.25 (6.56 శాతం) కోట్లు కేటాయించింది. అంటే 2023-24 ఆర్థిక సంవత్సరం కంటే 2024-25 బడ్జెట్‌లో రూ.2,241 కోట్లు అదనంగా ప్రతిపాదించింది. కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలి. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగా 15 శాతం నిధులైనా ప్రస్తుతానికి కేటాయించాలి. కానీ అందులో సగం కూడా కేటాయించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం బడ్జెట్‌లో విద్యకు 15 శాతం అయితే రూ.43,673.85 కోట్లు, 10 శాతం అయితే రూ.29,115.9 కోట్లు కేటాయించాలి. రాబోయే 2025-26 బడ్జెట్‌లోనైనా కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం 15 శాతం నిధులను విద్యారంగానికి కేటాయిస్తుందేమో చూడాలి. ప్రతి మండలానికి అధునాతనమైన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించింది. ఈ బడ్జెట్‌లో అందుకోసం రూ.500 కోట్లు ప్రతిపాదించింది. ఇప్పటి వరకు దాని అమలు కోసం ఎలాంటి కార్యాచరణను చేపట్టలేదు.

## నేడు కేటీఆర్ విచారణ

# ఏసీబీ అస్త్రాలు సిద్ధం

(మొదటి తరువాయి)

హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి మూడో ముద్దాయిగా ఉన్నారు. కాగా, ఫార్ములా-ఈ కార్ రేసుకు సంబంధించి ఫిర్యాదు చేసిన హెచ్ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఆయనను ఏడు గంటల పాటు ఏసీబీ అధికారులు విచారించి, వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈయనిచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేటీఆర్‌ను విచారించటానికి ఏసీబీ అధికారులు రంగం సిద్ధం చేసుకున్నారని తెలిసింది. ముఖ్యంగా, ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణకు సంబంధించి లండన్‌కు చెందిన ఎఫ్ఈఓ కంపెనీకి రూ.54.88 కోట్లను ఎవరి అనుమతితో బదిలీ చేశారు? అనే ప్రధాన ప్రశ్న మొదలుకొని ఫిర్యాదులో పేర్కొన్న పలు అంశాలకు సంబంధించి కేటీఆర్‌ను విచారించనున్నారని సమాచారం. ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై న్యాయమూర్తి తన తీర్పును రిజర్వ్ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఏసీబీ విచారించే కోణాలపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. మరోవైపు, ఏసీబీ విచారణకు అసలు కేటీఆర్ వస్తారా? లేదా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇంకోవైపు, 7న ఇదే కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారుల ఎదుట కేటీఆర్ హాజరు కావాల్సి ఉన్నది.

# గర్ల్‌ఫ్రెండ్‌ను పెళ్లాడిన కార్ల్‌సన్



హైదరాబాద్:తరంగాలు

ప్రపంచ నంబర్-1 చెస్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ గర్ల్‌ఫ్రెండ్ ఎల్లా విక్టోరియా మలోన్‌ను పెళ్లి చేసుకున్నారు. నార్వే రాజధాని ఓస్లోలో కుటుంబ సభ్యులు, కొద్దిమంది బంధువుల సమక్షంలో వివాహం ఘనంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకను నెట్‌ఫ్లిక్స్ సినీ బృందం చిత్రీకరించింది. ఇటీవల కార్ల్‌సన్ ఎనిమిదో సారి వరల్డ్ బ్లిడ్జ్ చెస్ ఛాంపియన్‌గా నిలవగా, టైటిల్ షేరింగ్ విషయంపై కాంట్రవర్సీ నడిచిన విషయం తెలిసిందే.

# ఈ-బస్సులతో ఆర్టీసీకి ముప్పు

- కేంద్ర ప్రభుత్వ భారీ సబ్సిడీ ప్రయివేటు సంస్థలకు మాత్రమే..
- డ్రైవర్లు, మెకానిక్‌ల పరిస్థితి అగమ్యగోచరం..
- కొనసాగుతున్న సిబ్బంది సర్దుబాటు ప్రక్రియ
- ఆర్టీసీలో 2030 నాటికి పూర్తిగా- బస్సులు



వరంగల్ తరంగాలు

విద్యుత్ బస్సులను (ఈ-బస్సులు) ఆర్టీసీలో ప్రవేశపెట్టడం వల్ల ఆర్టీసీ ప్రయివేటు సంస్థగా మారే ప్రమాదముందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికే కాలుష్య నివారణ పేరుతో ఈ-డ్రైవ్ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా ఈ-బస్సులను రంగంలోకి దింపింది. డీజిల్ బస్సుల వల్ల శబ్ధకాలుష్యంతోపాటు వాయుకాలుష్యం అధికమవుతుందని, దీన్ని నివారించడంలో భాగంగానే ఈ-బస్సులను ప్రవేశపెడుతున్నట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధాన పత్రంలో పేర్కొన్నాయి. ఇది చదవడానికి, చూడడానికి బాగానే ఉన్నా, ఈ-బస్సుల తయారీ, ఆపరేటింగ్ చేయడం వంటి వాటిని ప్రయివేటు కంపెనీలకు కేంద్రం అప్పగించడంతో పాటు వాటికే భారీ సబ్సిడీలను ఇస్తోంది. ఇది ప్రభుత్వ రంగంలోని ఆర్టీసీ వంటి సంస్థలకు కాకుండా, ప్రయివేటు సంస్థలకు ఇవ్వడమంటే ప్రయివేటీకరణను ప్రోత్సహించడమేనన్నది అర్థమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఆర్టీసీ వంటి సంస్థలను ప్రయివేటుపరం చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యంగా కనిపిస్తోందని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు అంటున్నాయి.


ఆర్టీసీలో ఒక్క బస్సుకు ఆరుగురు సిబ్బంది అవసరం. 1:6 నిష్పత్తిలో నియామకాలను చేపట్టేవారు. విద్యుత్ బస్సులు రంగ ప్రవేశం చేస్తే ఈ నియామకాలు పూర్తిగా నిలిపివేసే అవకాశముంది. విద్యుత్ బస్సుల రంగ ప్రవేశంతో 1:1 సిబ్బంది మాత్రమే ఉండే అవకాశముంది. ఈ-బస్సులకు 1 కిలోవాట్‌కు రూ.10 వేల సబ్సిడీని కేంద్రం ఇస్తుంది. ఇదే సబ్సిడీని ప్రభుత్వరంగంలోని ఆర్టీసీ కార్పొరేషన్‌లకు ఇస్తే ఎంతో లాభదాయకంగా ఉండేదని కార్మికులు అంటున్నారు. 2030 నాటికి రాష్ట్రంలో 9,300 డీజిల్ బస్సుల స్థానంలో విద్యుత్ బస్సులను నడపడానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో ఇప్పటికే 190 విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. హైదరాబాద్‌లోనే 115 విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. ఈ ఏడాది హైదరాబాద్‌లో 1000 విద్యుత్ బస్సులు, 2026 నాటికి మొత్తం 2,800 విద్యుత్ బస్సులు తీసుకురావడానికి రంగం సిద్ధమైంది.

# ఛత్తీస్‌గఢ్‌లో పేలిన తూటా

(మొదటి తరువాయి)

అబూజ్‌మడ్ ప్రాంతం మావోయిస్టులకు ఒక కంచుకోట. బస్తర్ ప్రాంతంలోని నారాయణ్‌పూర్‌లో ఈ ప్రాంతమున్నది. గతేడాది కూడా ఇక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. మావోయిస్టులున్నారన్న సమాచారం అందటంతో నారాయణ్‌పూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగావ్ నుంచి డీఆర్‌జీ బృందాలు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు జాయింట్ ఆపరేషన్‌ను జరిపాయని బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందర్‌రాజ్ తెలిపారు. శనివారం సాయంత్రం ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. ఇది కొన్ని గంటల పాటు సాగింది. కాల్పులు ఆగిన వెంటనే సెర్చ్ ఆపరేషన్‌ను భద్రతా బలగాలు జరిపాయి. చనిపోయిన నలుగురు మావోయిస్టులు పీపుల్స్ లిబరేషన్ గోరిల్లా ఆర్మీ (పీజీఎల్ఏ) యూనిఫాం ధరించి ఉన్నారు. మృతదేహాల, అక్కడున్న ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎదురుకాల్పుల్లో డీఆర్‌జీ కానిస్టేబుల్ సన్నూ కరం ప్రాణాలు వదిలారు. ఈ ఎన్‌కౌంటర్ ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది మొదటిది కావటం గమనార్హం.

# రైతు భరోసాపై అన్నీ అబద్ధాలే..



(మొదటి తరువాయి)

పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అంటేనే అబద్ధాల చరిత్ర అని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి నిరూపించారనీ, రైతు భరోసా అబద్ధాలపై ఆపార్టీ జాతీయ నాయకుడు రాహూల్‌గాంధీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఆదివారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీపై కూడా ఇలాగే అబద్ధాలు చెప్పారనీ, జనవరి 26 నుంచి రైతుభరోసా అబద్ధానికి చట్టబద్ధత కల్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని క్షమించదని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇచ్చిన మాట తప్పడమేనా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఉద్యోగుల పరిస్థితులు బాగుండేవంటూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను కించపరిచారని ఆక్షేపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాదులో హైడ్రా, మూసీ పేరుతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేయడంతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ. 1.38 లక్షల కోట్ల అప్పు చేశారనీ. తాము రూ.5,943 కోట్ల రెవిన్యూ మిగులుతో రాష్ట్రాన్ని అప్పగించామని వివరించారు. హార్టికల్చర్ రైతులకు రైతు భరోసాపై స్పష్టత ఇవ్వలేదనీ, ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.

# ఢిల్లీలో సంక్షేమం ఆగదు



(మొదటి తరువాయి)

సాహిబాబాద్‌లోని ఆర్ఆర్‌టిఎస్ స్టేషన్ నుంచి న్యూ అశోక్ నగర్ ఆర్ఆర్‌టిఎస్ స్టేషన్ వరకూ రైళ్లలో ప్రయాణీకులు, విద్యార్థులతో కలిసి మోడీ ప్రయాణించారు. ఢిల్లీ మెట్రో ఫేజ్ 4లో తొలి సెక్షన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించారు. జనక్‌పురి వెస్ట్ నుంచి కృష్ణ పార్క్ వరకూ ఈ సెక్షన్ నిర్మించారు. తాజా సెక్షన్‌తో ఢిల్లీ మెట్రో మొత్తం పొడవు 394.448 కి.మీలకు చేరుకుంది. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి వస్తే ఇక్కడ జరుగుతున్న సంక్షేమ పథకాలు ఆగవని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఆదివారం రోహిణి ప్రాంతంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఇక్కడ బిజెపి అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమ పథకాలు ఏవీ నిలిపివేయమని ప్రధాని తెలిపారు. అంటే ఆప్ పాలనలో సంక్షేమ చర్యలు బాగున్నాయని ప్రధాని పరోక్షంగా అంగీకరించినట్లేనని పరిశీలకులు అనుకుంటున్నారు.

# మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**-ఐద్వా ఖమ్మం జిల్లా కార్యదర్శి బండి పద్మ డిమాండ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బండి పద్మ ఐద్వార్ జిల్లా అధ్యక్షురాలు మాచర్ల భారతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఖమ్మం త్రీ టౌన్ లో స్థానిక 29వ డివిజన్లో ఐద్వా మహాసభ రంగు పుష్పావతి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బండి పద్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలంటే అలాగే మహిళల సమస్యలు పరిష్కారం కావాలంటే మహిళలపై జరుగుతున్న దాడులను ఖండించాలి అంటే వాళ్లపై జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే మేలులకు లంగీక దాడులు చేస్తున్న వారికి వెంటనే శిక్షలు పడాలి అంటే చట్టసభల్లో మహిళలు అత్యధికంగా ఉండాలి. అలా ఉన్నప్పుడే మహిళలు ముందుకెళ్లటానికి అభివృద్ధి పథంలో నడవడానికి దోహదపడుతుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా 29వ డివిజన్ మహిళా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5వ 3 టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగ సులోచన, 29వ డివిజన్ మహిళా సంఘం అధ్యక్షురాలుగా రంగు పుష్పావతి, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా భూక్య సుభద్ర, కమిటీ సభ్యులుగా సునీత, దొబ్బ సుభద్ర, మేడబోయిన నవిత, సుంకరి లింగేశ్వరి, నూకల రమా, వడ్డే ధనమ్మ, నాగమణి, స్రవంతి, ఊడుగుల పద్మ, గంగమ్మ, ప్రశాంతి, రేణుక, దేవి, టీ పద్మ, జి రజిత, జి ఉమా, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

**-నల్లబెల్లి మండల పార్టీ నాయకులు**



**నల్లబెల్లి,జనవరి05, తరంగాలు:** నల్లబెల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం వారిని వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి కొత్త పెల్లి కోటిలింగాచారి. క్లస్టర్ ఇంచార్జి గందె శ్రీనివాస్ గుప్తా డిమాండ్ చేశారు ఆదివారం మండల పార్టీ కార్యాలయంలో పత్రికా విలాఖరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోత్ సారంగపాణి ని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను వెంటనే విడుదల చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ ప్రజల సాక్షిగా రాహుల్ గాంధీ తో. రైతు భరోసాను 15వేల రూపాయలు చేసి ఇస్తామని హామీ ఇచ్చిందో దానిని ఇప్పుడు 15 వేల నుండి 12 వేలకు తగ్గించి ఇస్తామని చెప్పి తెలంగాణ ప్రజలను, రైతాంగాన్ని మోసం చేస్తుంది. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోత్ సారంగపాణి జిల్లా ముఖ్య నాయకులు కలిసి వరంగల్ జిల్లా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి రైతు భరోసాను15 వేల నుండి 12 వేలకు తగ్గించడం సమంజసం కాదు అని సామరస్య పూర్వకంగా వినతి పత్రం అందిస్తామని కోరగా వరంగల్ సీపీ అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. దీనినీ బిఆర్ఎస్ మండల పార్టీ తరపున తీర్వగా ఖండిస్తున్నాం. ఇప్పటికే రెండు టర్మ్ముల రైతుబంధును ఎగగొట్టి ఆ రెండు సార్లు రైతుల ఖాతాలో రైతుబంధుగా వేయవలసిన డబ్బులను రుణమాఫీ పేరు తోటి కొంతమంది రైతులకే రుణమాఫీ చేసి ఇంకా చాలామంది రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు గ్యారెంటీ ల పేరుతో. మార్పు అంటూ ప్రజల్లోకి వచ్చి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడం తమ వల్ల కాదని తెలిసి ప్రజలను రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని నల్లబెల్లి బి.ఆర్.ఎస్. పార్టీ తరపున ఖండిస్తున్నాం. ఈ పత్రిక సమావేశం లో , నానే బోయిన రాజ రామ్ యాదవ్. క్యాతమ్ శ్రీను వాస్ ,గుమ్మడి వేణు , గోనెల నరహరి , నాగెల్లి శ్రీనివాస్ , వేల్పుల రవి ,పాండవుల రాంబాబు md నన్నే సాహెబ్ గారు, పెండ్యాల మహేందర్ ,బూస సదయ్య , మాటూరి హరిష్ , దూర్గని రాజు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నాను.

## నూతన పట్టు వస్త్రాల అలంకరణకు హాజరైన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 05(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత సైదులు గౌడ్ల పిల్లల నూతన పట్టు వస్త్రాల అలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్లు ఏలిమినేటి సందీప్ రెడ్డి , గుజ్జ దీపికా యుగంధర్ రావు , తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ , ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ , రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి , చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి , మథర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 05(తరంగాలు) :** ఎరవల్లిలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రోజు బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెసిఆర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి , తాజామాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి మరియు ఉమ్మడి నల్లగొండ మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ళ శేఖర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య,డా,,గాదరి కిషోర్ కుమార్,భాస్కర్ రావు, జిల్లా పరిషత్ అధ్యక్షులు తదితరులు తెలిపిన వారిలో ఉన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన యువసేన ఫౌండేషన్



**మఠంపల్లి, జనవరి5(తరంగాలు)** సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో కొంతమంది వృద్ధులకు ఆదివారం యువసేన ఫౌండేషన్ వారు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంపాటి సందీప్ మాట్లాడుతూ ఈ శీతాకాలంలో కురిసే మంచు. చలికి వృద్ధులు చాలా ఇబ్బంది పడతారు కాబట్టి వారిని దృష్టిలో పెట్టుకొని మా వంతు సహాయంగా కొంతమందికి దుప్పట్లు పంపిణీ చేశాం. డబ్బు అధికారం దేనిలోని దొరకని ఆనందం ఇతరులకు సహాయం చేయడంలో ఉంటుందని మా ఫౌండేషన్ సభ్యులందరం భావించాం. ఇదేవిధంగా మా వంతుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూతోటి వారికి సహాయం అందిస్తామని మా యువత ముందుంటుందని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు వల్లపుదాస్ ఉపేందర్,గురవయ్య, జోష్, నాగరాజు,సాయి,సైదులు, నరసింహ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లిపురం ఎం ఆర్ పి ఎస్ గ్రామ శాఖ ఎన్నిక



**మఠంపల్లి, జనవరి5తరంగాలు** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని అల్లిపురం గ్రామం నూతన ఎం ఆర్ పి ఎస్ కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. ఇట్టి ఎన్నిక కార్యక్రమానికి ఎం ఎస్ పి హుజుర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి ప్రసాద్మాదిగ,మఠంపల్లి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాదిగ ఆధ్వర్యంలో నూతన గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. అల్లిపురం ఎం ఆర్ పి ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కొత్తపల్లి గణేష్ మాదిగ,ఉపాధ్యక్షులుగా ఇంజమూరి నరేందర్మాదిగ , ప్రధాన కార్యదర్శిగా పాతకోటి వెంకటేశ్వర్లుమాదిగ , అధికార ప్రతినిధిగా చిన్నపంగు రాముమాదిగ ,కార్యదర్శిగా చిన్నపంగు నాగేశ్వర్రావుమాదిగ ,సాంస్కృతిక కార్యదర్శి చిన్నపంగు లాజర్మాదిగ ,సహాయ కార్యదర్శి ఇరుగు వినోద్మాదిగ ,ప్రచార కార్యదర్శి బుర్ర శాంతికుమార్మాదిగ కార్యవర్గ సభ్యులుగా ఇరుగు సన్నీమాదిగ , కొత్తపల్లి ప్రశాంత్మాదిగ , కడెం కనకయ్యమాదిగ , అమరారపు నరేష్మాదిగ,బుర్ర రాంబాబుమాదిగ లు ఎన్నికైనారు. ఈకార్యక్రమనికి అల్లిపురం గౌరవసలహాదారులు చడపంగు కోటేశ్వరరావుమాదిగ ,ప్రధానోపాధ్యాయులు బుర్ర వీరయ్యమాదిగ , చడపంగు గోపయ్యమాదిగ , ఆనందరావు మాదిగ , కొత్తపల్లి ఎల్లయ్య మాదిగ , ఆశీర్వాదం మాదిగ ,పెద్ద గోపయ్యమాదిగ,గిరిబాబుమాదిగ,సుధాకర్మాదిగ ,ఎల్లేష్ మాదిగ , రమేష్ మాదిగ,రాకేష్మాదిగ ,కృష్ణమాదిగ ,సిమోన్మాదిగ , మల్లేష్మాదిగ ,చరణ్ మాదిగ , నర్సింహారావుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ గా సైదులు ప్రమాణస్వీకారం



**మఠంపల్లి, జనవరి5,(తరంగాలు)** సూర్యాపేటజిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వెంచేసిఉన్న శ్రీవేణుగోపాల స్వామి దేవాలయ నూతన కమిటీ చైర్మన్ గా సింగారపు సైదులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు సభ్యులుగాకంచాల వీరారెడ్డి, ఉబ్బేపల్లి సైదులు, పుట్టపాకల మల్లేశ్వరి, ఐతగాని శివయ్య, నరగిరినాథుని రామకృష్ణమాచార్యులు వార్ల చే ఎండోమెంట్ అధికారి ప్రమాణస్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, మండల పార్టీ అధ్యక్షులు భూక్యా మంజునాయక్,మాజీ సర్పంచ్లు ఆధురి కిషోర్రెడ్డి, చిలకగురవయ్య,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ గుండెపంగు నాగుల మీరా, గంగసాని యల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొండేటి రాంరెడ్డి,మోడే లింగయ్య యాదవ్, మాలోతు నాగునాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయ ఛైర్మన్ కు ఘన సన్మానం



**మఠంపల్లి,జనవరి5,తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం కమిటీ నూతన ఛైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సింగారపు సైదులుని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన హుజూర్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ ఛైర్మన్ కుక్కల నాగరాజు, మఠంపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వెంకట రెడ్డి, యాతవాకిల్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాసాని వెంకటాచారి, యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల అంజి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జక్కుల గురవయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వైరస్, బొబ్బరిని తట్టుకునే శక్తి బాల సంకరజాతి విత్తనాలు




**నడికూడ జనవరి 5 తరంగాలు**
హెనిష్ట సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ రామచంద్రారెడ్డి. ఆధ్వర్యంలో హెనిష్ఠ సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బాల సంకరజాతి మిరప విత్తన పంట క్షేత్ర ప్రదర్శనను హనుమకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో పోషాల సదయ్య మిరప పంట క్షేత్రంలో కంపెనీ ప్రదర్శన చేపట్టగా వేలాదిమంది రైతులు బాలమిరప పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ బిజినెస్ మేనేజర్ రామచంద్రారెడ్డి రైతులతో మాట్లాడుతూ బాల మిరప విత్తనం వేయడం ద్వారా పంటలో వైరస్, బొబ్బరిని తట్టుకునే శక్తి ఉండి తద్వారా ఎకరాకు 30 నుండి 40 క్వింటాల్ల దిగుబడి పొందవచ్చని చివరి కొమ్మ వరకు కాయలు ఉండడం బాలమిరప విత్తనానికి ప్రత్యేకత అని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరగల్ వంశీ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ సవాయి రవి ,శ్రీనివాస్, డీలర్ పరకాల జై కిసాన్ అగ్రిమాల్ మల్లారెడ్డి, కంపెనీ ప్రతినిధులు వినయ్, హరికృష్ణ, మధు, కోటేశ్వరరావు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ప్లేయర్స్ కి టీ షర్ట్స్ బహూకరించిన చాడా తిరుపతిరెడ్డి.



**నడికూడ జనవరి 5 తరంగాలు**
నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో ఐదు జిల్లాల క్రికెట్ పోటీలు చాడా తిరుపతిరెడ్డి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా చాడా తిరుపతిరెడ్డి చర్లపల్లి క్రికెట్ టీం సభ్యులకు తన సొంత ఖర్చులతో టీ షర్ట్స్ బహుకరించి చాడ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఐదు జిల్లాలతో పోటుపడుతున్న మా గ్రామ క్రికెట్ టీం యువకులు ప్రైస్ కొట్టవలసిందిగా కోరారు. 15 రోజులు జరిగే ఈ క్రికెట్ టోర్నమెంట్ ని దిగ్విజయంగా పూర్తి చేయాలని గ్రామం తరపున కోరుకుంటున్నాను. దాదాపుగా ఐదు జిల్లాల నుండి ఇప్పటివరకు 45 టీములు రిజిస్ట్రేషన్ చేసుకున్నవి ఈ పోటీలో 15 రోజులపాటు జరిగే అవకాశం ఉన్నది ప్రతిరోజు మూడు టీములు ఒక మ్యాచ్ కి 10 ఓవర్లు నిర్ణయించడం జరిగినది మొదటి బహుమతి 20 వేల రూపాయలు నగదుగా రెండవ బహుమతి పదివేల రూపాయలు నగదుగా అలాగే మ్యాన్ అఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ద సిరీస్ బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ బెస్ట్ కీపర్ గా రాణించిన ప్లేయర్స్ కి బహుమతులు ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందికొండ బుచ్చిరెడ్డి, ముస్క దేవేందర్, బండి కరుణాకర్, దూడే అనిల్, ముదిరాజ్ కాలనీ యువకులు గ్రామంలో ఉన్న వివిధ సంఘాల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పోలీసుల వినూత్న కార్యక్రమం





**-హెల్మెట్ ధరించని వాహనదారులకు గులాబీ పువ్వు అందజేత**
**-ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి**
**-వర్దన్నపేట ఎస్ఐ చందర్**



**వర్దన్నపేట, 05జనవరి,తరంగాలు:**
రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా వర్దన్నపేట పోలీసులు ఎస్ఐ చందర్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు.జనవరి ఒకటి నుండి 31వరకు నిర్వహించే రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆదివారం వర్దన్నపేట పోలీసులు వినూత్న కార్యక్రమం చేపట్టారు.వర్ధన్నపేట ఎస్ఐ బి చందర్, సిబ్బంది వర్ధన్నపేట పట్టణంలో వాహనదారులకు రహదారి భద్రత విషయంలో తగు సూచనలు ఇస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బైకులు నడపాలని సూచించారు.హెల్మెట్ ధరించిన వాహనదారులను అభినందిస్తూ, హెల్మెట్ ధరించని వాహనదారులకు గులాబీ పువ్వు ఇస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రమాదానికి గురై కుటుంబానికి దూరం కావద్దని యువతకు సందేశం ఇచ్చారు.ఈ సందర్బంగా ఎస్ఐ చందర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రహదారి భద్రతా మాసోత్సవాలను ఈ నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు.

# నటుడు కేశవను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు.



**పరకాల జనవరి 5 తరంగాలు:**
పాన్ ఇండియా చిత్రం పుష్ప సినిమాలో హీరో అల్లు అర్జున్ స్నేహితుడిగా నటించి తన నటనతో ప్రేక్షక మహాశయుల మదిలో నిలిచిన మన తెలంగాణ ముద్దుబిడ్డ నటుడు కేశవ ఆదివారం రోజున పరకాల పట్టణానికి విచ్చేసిన నేపథ్యంలో పరకాల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ బండి సారంగపాణి శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం -పరకాల మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు అరుణ ఫర్టిలైజర్స్ ప్రోప్రైటర్ పుష్ప సినిమా నటుడు కేశవ నీ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన తెలంగాణ ముద్దుబిడ్డ పరకాల పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న చిన్న కోడెపాక గ్రామానికి చెందిన కేశవ పుష్ప చిత్రంలో నటించి తన నటనతో ఎందరో ప్రేక్షకుల మనసులు దోచుకున్న నటుడు కేశవ మరెన్నో చిత్రాల్లో వినూతన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరించాలని కోరారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రమణి జన్మదిన వేడుకలు




**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు రమణి జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి రమణి సన్నిహితులు స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 05,(తరంగాలు):**
నేడు జనగామ కలెక్టరేట్ కార్యాలయం నందు ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నేడు కలెక్టరేట్ అందు జరుగు ధర్నాను కార్యకర్తలు కార్మికులు ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇండ్లు స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు120 గజాల స్థలం ఇంటి నిర్మాణానికి 15 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సోమవారం జరిగే ధర్నాకు ప్రజలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాట సుధాకర్, తాటికాయల రేణుక, బంగారు చిరంజీవి, ఎర్ర రవి, తోట నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై పి బాబు ను సన్మానించిన గుర్రంబోడునూతన లిఫ్ట్ ఛైర్మన్




**మఠంపల్లి, జనవరి 5,తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి. బాబు ను ఆదివారం నూతనంగా ఎన్నికైన గుర్రబోడు లిఫ్ట్ ఇరిగేషన్ ఛైర్మన్ రామావత్ హనుమ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్సై బాబు మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణక త్ రామారావు, మాజీ లిఫ్ట్ ఛైర్మన్ మూడవత్ మట్టపల్లి నాయక్, రమావత్ బన్యా నాయక్, కేతావత్ హాతిరాం నాయక్, మూడవత్ బాల నాయక్, ఎం .మోతిలాల్ నాయక్, రామావత్ నరసింహ నాయక్, ఆర్. మన్యా నాయక్, పార్వతీ రాము మాజీ వార్డ్ మెంబర్, ఎం. చందు నాయక్, రామ్ చందర్ నాయక్, ఎం రమేష్ ఎం శంకర్ నాగు నాయక్ ఆర్ నాగు నాయక్, మగ్యా నాయక్, ఆర్. శివ ,ఆర్.నాగు, ఎం మత్రు, ఎం మురారి, ఆర్. రామారావు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# అబద్దాలకు పుట్టినిల్లు బిఆర్ఎస్ పార్టీ

**-దళితుడిని సీఎం చేస్తానని అధికారంలోకి రాగానే మాట తప్పిన కేసీఆర్**

**-కేటీఆర్ వి అన్ని బూటకపు మాటలే**

**-తిప్పి కొట్టిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్దన్నపేట,05జనవరి,తరంగాలు:** అబద్దాలకు పుట్టినిల్లు కేసీఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ అని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఉద్యమం సమయంలో కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తొలి ముఖ్యమంత్రిగా దళితుడినే చేస్తానని మాట ఇచ్చి దళితులను మోసం చేసి తానే ముఖ్యమంత్రి పదవిలో కూర్చొని మాట తప్పిన వ్యక్తి కేసీఆర్,బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.అంతేకాక దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మాట తప్పిన పార్టీ కూడా బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో డబ్బా ఇళ్లు ఇచ్చారని,అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటాడని, మేక,కోడి ఎక్కడ కట్టాని డబుల్ బెడ్ రూం ఇస్తామన్న దద్దమ్మ పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు.బీసీలకు న్యాయం చేయలేని బిఆర్ఎస్ పార్టీ నేడు బీసీల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు.అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నాయకుడు అచ్చోసిన ఆంబోతుల్లాగా బిల్లా,రంగా రాష్ట్రం మీద పడి అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్రం పార్టీ చేయని విధంగా రైతులకు రుణ మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. రైతులకు,రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12,000 అందించబోతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని బిఆర్ఎస్ పార్టీ లాగా అబద్దపు హామీలతో అధికారంలోకి రాలేదన్నారు. ప్రజా ఆశీర్వాదంతో ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను పూర్తి చేసుకుంటూ వస్తున్నది తమ ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన కూడా కొన్ని బోగస్ సోషల్ మీడియా ఛానెల్ నీ అడ్డం పెట్టుకొని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఖబర్దార్ బిడ్డ మంచి చేస్తే హర్షించండి కానీ తమ సిఎం మీద,నాయకుల మీద పిచ్చి పిచ్చి కూతలు కూస్తే సహించేది లేదన్నారు.

# విద్యార్థులలో చైతన్యాన్ని నింపిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్



**వర్దన్నపేట,05జనవరి,తరంగాలు:** జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేటలో ఘనంగా నిర్వహించినట్లు వరంగల్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తాటిపాముల రమేష్,ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పదవ తరగతి విద్యార్థులలో నూతన చైతన్యాన్ని తీసుకొని రావడమే కాకుండా సబ్జెక్టుపై అభిరుచిని పెంచిందని వారు తెలిపారు.సొంత ఖర్చులతో భోజనాలను, నగదు బహుమతులను ఇవ్వడం వలన సోషల్ ఫోరం బాధ్యులను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ పోటీలలో తెలుగు విభాగంలో మొదటి విజేతగా ఎల్ రామ్ చరణ్ జడ్పీహెచ్ఎస్ కొలన్ పల్లి, ద్వితీయ విజేతగా జి శ్రీధర్ జడ్పీహెచ్ఎస్ ఊకల్, తృతీయ విజేతగా బి అనన్య జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి,ఇంగ్లీష్ విభాగంలో మొదటి విజేతగా బి విష్ణువర్ధన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రిష్ణకాలనీ, ద్వితీయ విజేతగా ఎన్ వర్షిత ప్రభుత్వ ఉన్నత పాఠశాల నరేంద్ర నగర్,తృతీయ విజేతగా ఎం నిశ్చల్ కార్తికేయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫోర్ట్ వరంగల్,అదేవిధంగా రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ విజేతగా దివ్యశ్రీ,టిజీఆర్ఎస్ నెక్కొండ, ద్వితీయ విజేతగా ఎస్ స్పందన ఎంజేపీ ఖానాపూర్,తృతీయ విజేతగా ఆర్ సాయిచరణ్ ఎంజేపీ బాలుర ఫోర్ట్ వరంగల్ విజేతలుగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఏఎంఓ సృజన్ తేజ,జిసిడిఓ ఫ్లోరెన్స్, డీసీఈబి సెక్రటరీ కృష్ణమూర్తి,ఏసీజీ అరుణ, శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా బాయి,సోషల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,జిల్లా సోషల్ ఫోరం గౌరవ అధ్యక్షులు మహమ్మద్ గఫార్, మంగ రాజన్న, విశ్వనాథం,అసోసియేట్ అధ్యక్షులు సాంబమూర్తి, భూపాల్ రెడ్డి,గిరిగాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బిక్షపతి,సంపత్,గుడివాడ అశోక్, చిలువేరు శ్రీనివాస్, హరిలాల్, మహిళా ఉపాధ్యక్షురాలు సురేఖ, సంధ్య, శ్రీదేవి, తల్లిదండ్రులు,గైడ్ టీచర్లు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థుల ఆహారం,విద్య పట్ల నిర్లక్ష్యం వహించొద్దు





**-ఎంజేపీ సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ సత్య శారదా**





**వరంగల్,05జనవరి,తరంగాలు:** సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల ఆహారం, విద్య పట్ల నిర్లక్ష్యం వహించొద్దని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు.ఆదివారం వరంగల్ జిల్లా ఉర్సుగుట్టలోని మహాత్మా జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ ఆకస్మిక తనిఖీలో హాస్టల్ పరిసర ప్రాంతాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న మెను ప్రకారం విద్యార్థినులకు పౌష్టిక ఆహారం అందిస్తున్న విదానాన్ని పరిశీలించి విద్యార్థినులతో కలిసి సంభాషించారు.ఈ సందర్శనలో పదవతరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్ష కిట్స్ పంపిణీ చేయగా వారు ఆనందాన్ని వ్యక్తం చేసారు.వంటశాల ఆహారపదార్థాలు, వంట దినుసులను నిలువచేసే విదానాన్ని, బియ్యం శుద్ధి చేసే యంత్రాన్ని పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు ఏ క్షేణంలోనైన ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని గమనించి ప్రతి నిత్యం పాఠశాల,వంటశాల,తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఈ సందర్శనలో బీసీ సంక్షేమ అధికారి పుష్పలత,జడ్పీ సీఈవో రాంరెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



**ఆత్మకూరు జనవరి 5 తరంగాలు** ఆదివారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మోడల్ ఇందిరమ్మ ఇల్లుకు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ. ఇల్లులేని ప్రతీ పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిదన్నారు. ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇల్లు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూమి కోల్పోయిన రైతులకు 863 ఇండ్లను మంజూరు చేసామని తెలిపారు. మోడల్ ఇంటి నమూనాను మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని అన్నారు. మోడల్ హౌస్ యొక్క ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని బట్టి ఇంటి నిర్మాణం ఉంటుందని అన్నారు.

## రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



**పరకాల జనవరి 5 తరంగాలు** పరకాల పట్టణ కేంద్రంలోని మయూరి గార్డెన్లో ఆదివారం రోజున రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 ను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కరాటే పోటీలకు నిర్వహిస్తున్న నిర్వాహకులను, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు.విద్యార్థులకు విద్యతో పాటు వ్యాయామం ఆత్మ రక్షణ క్రీడల్లో ప్రవేశం ఎంతైనా అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు.యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు,మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తొర్రూర్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...

**-అధ్యక్షులుగా తాళ్ల మల్లయ్య గౌడ్..**





**తొర్రూర్ జనవరి 5 తరంగాలు...** తొర్రూర్ మండల ఉద్యమకారుల ఫోరం టి యు ఎఫ్ సమావేశం స్థానిక హై స్కూల్ ఆవరణంలో జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు ఆనాపురం వెంకన్న గౌడ్ సమక్షంలో జరగగా ఇట్టి సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల ఉద్యమకారులు పాల్గొని తోరూర్ మండల అధ్యక్షులుగా తాళ్ల మల్లయ్య గౌడ్ ఉపాధ్యక్షులుగా మన్న వెంకన్న గౌడ్ ప్రతాపని లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి కోదునూరు సుధాకర్ కోశాధికారి మంగళపల్లి నాగరాజు కార్యదర్శి ఎరుపుల వెంకన్న పైన్ల వెంకటయ్య ప్రచార కార్యదర్శి మాలోత్ హుస్సేన్ నాయక్ సాంస్కృతిక కార్యదర్శి పంజాల బుచ్చి రాములు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు నరసింహారెడ్డి, కొండ వెంకన్న, మంకాల దేవేందర్, ఎల్లారెడ్డి, పంతం సురేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడికి తలకు తీవ్ర గాయాలు



**చెన్నరావుపేట,05జనవరి,తరంగాలు:** నెక్కొండ నర్సంపేట రహదారి మధ్యలో నూతన దాబా సమీపంలో బీరవెల్లి నవీన్ అనే వ్యక్తి వరంగల్ నుంచి గాజుల గట్టుకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో పక్కన ఉన్న కల్వర్టును ఢీకొని నవీన్ అనే వ్యక్తికి తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన సంఘటన స్థలంలో ఉన్న వారు 108 అంబులెన్సుకు సమాచారం ఇవ్వగా చెన్నారావుపేట మండలంలోని 108 హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని నవీన్ అనే వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి అతని దగ్గర ఉన్న విలువైన ఆభరణాలు డబ్బులు 4 లక్షల రూపాయలు నగదు, బంగారం స్వాధీనం చేసుకొని భద్రపరిచి క్షతగాత్రుడిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రికి చేరుకున్న అనంతరం క్షతగాత్రుడి బంధువులు,అతని భార్యకు డాక్టర్ సమక్షంలో నాలుగు లక్షల రూపాయలు నగదు, బంగారం అందజేశారు.ఈ సందర్భంగా 108 సిబ్బంది,ఈఎంటి రాజేంద్రప్రసాద్ పైలెట్ నాగరాజు ను నవీన్ బంధువులు అభినందించారు.

## ప్రారంభమైన గ్రామ వికాస ప్రశిక్షణ వర్గ రెండు రోజుల శిక్షణా తరగతులు



**వర్ధన్నపేట, 05జనవరి,తరంగాలు:** తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రశిక్షణ వర్గ రెండు రోజుల శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి.వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రశిక్షణ వర్గ రెండు రోజుల శిక్షణా తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి.ఈ రెండు రోజుల శిక్షణా తరగతులకుగాను తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల నుండి 40 మంది మహిళ పురుష కార్యకర్తలు పాల్గొన్నారు. దీనిలో భాగంగా గో ఆధారిత వ్యవసాయం, ఆధ్యాత్మిక చింతన,భజన మండలి,పర్యావరణ పరిరక్షణ ఆర్థిక స్వావభలంన అనే అంశాలపై అవగాహన పై అఖిల భారతీయ అధికారి గురురాజు జీ,రమేష్ జీ,జిన్న సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ సునంద ముఖ్య అతిథులుగా పాల్గొని మార్గ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ మల్లారెడ్డి,జిల్లా సహకార్యవాహ్ శంకర్,వరంగల్ గ్రామీణ జిల్లా సామాజిక సమరసత బాధ్యులు మోడెం కుమారస్వామి,జిల్లా వ్యవస్థాపక ప్రముఖ్ అనుమాస ప్రేమ్ ప్రసాద్,వర్ధన్నపేట ఖండ కార్యవాహ జోగుల ఎల్లస్వామి,పోశాల సూర్యనారాయణ,నాంపల్లి యాకయ్య,దేవస్థానం ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**హనుమకొండ ప్రతినిధి ,05జనవరి,తరంగాలు:** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.హనుమకొండలోని శ్రీనివాస పినాకిల్ ఆసుపత్రిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి,రామేశ్వం గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్ తల్లి అనారోగ్యంతో,రాయపర్తి మండలం ఏకె తండా మాజీ సర్పంచ్ చక్రు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి దయాకర్ రావు ఆదివారం ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# రాజకీయ ఉనికి కోసమే కవిత బీసీ నినాదం

-బీసీకి బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వండి

-వెలమ కులాన్ని బీసీలలో కలిపే కుట్రకు తెరలేపిన కల్వకుంట్ల కవిత

-అధికారంలో ఉన్నప్పుడు అనగదొక్కి నేడు బీసీల జపమా

-యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



**వర్ధన్నపేట,05జనవరి,తరంగాలు:** దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి పదవి బీసీకి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం డిమాండ్ చేశారు.ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసమే కవిత బీసీ నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు.పదేళ్లలో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు కొత్తగా న్యాయం చేస్తానంటే నమ్మేందుకు బీసీ బిడ్డలు అమాయకులు కాదన్నారు.బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా,వారికి న్యాయంగా అందించవలసిన నిధులను కూడా ప్రక్కదోవ పట్టించారని ఆరోపించారు.అధికారం పోయిన తర్వాత కపట ప్రేమ చూపుతో కల్వకుంట్ల కుటుంబం ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమై మొసలికన్నీరు కారుస్తుందని విమర్శించారు. బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అధికారం పోయిన తర్వాత బీఆర్ఎస్ కు బీసీలు గుర్తుకు రావడం విచిత్రంగా ఉందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల గొంతు కోసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని మండిపడ్డారు.బీసీలంతా ఈ కుట్రలను గమనించి బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కోసం పెద్దపీట వేస్తుంటే,బీఆర్ఎస్ కు నచ్చడం లేదని అందుకే ఈ దొంగ దీక్ష పేరిట డ్రామాలు మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బిజెపి నూతన మండల అధ్యక్షుని ఎన్నిక కోసం అభిప్రాయ సేకరణ



**ఆలేరు ఆర్సీ, జనవరి 05(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు నూతన బూతు కమిటీలు వేయడం జరిగింది. క్రియాశీల సభ్యుల అభిప్రాయం సేకరించడం జరిగింది. మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా దంతూరి సత్తయ్య,బంద్రపు లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చెంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తుమల మురళీధర్ రెడ్డి,బొబ్బలి ఇంద్ర రెడ్డి, దయ్యాల కుమారస్వామి, తడిసిన మల్లారెడ్డి, అబోజు అంజి,తవిటి రాము రెడ్డి, బండారు సత్తనారాయణ, బండ సోమ్య, నాగం సత్తిరెడ్డి, పరకాల రాంబాబు, ముప్పడి ప్రవీణ్, సాయి,కే నర్సింహా, కే వెంకటేష్, బూడిద నరసింహా, ఆకుల సత్య, గజ్జెల్లి మధు, మేడి సాగర్,భోజ పవన్, లోడి మహేష్,సూరి, గణేష్ రెడ్డి, సుదగాని శ్రీహరి, నరకట్పల్లి వాసుదేవు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం...

### బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ



**నర్సంపేట జనవరి 05 తరంగాలు:** రైతు భరోసా పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఎకరాకు రైతు భరోసా 15000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన తర్వాత ఇప్పుడు ఎకరాకు 12000 ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పడం రైతులను మోసం చేయడమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రెండు సీజన్లు రైతు భరోసా ఇవ్వలేదని అట్టి పాత రైతు భరోసా బాకీ ఎకరాకు 15,000 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ కింద 40,000 కోట్లు చేయవలసి ఉండగా కేవలం 20 వేల కోట్లు మాఫీ చేసి సగం మంది రైతులకు రుణమాఫీ చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. అదేవిధంగా కౌలు రైతులకు రైతు భరోసా ద్వారా ఎకరాకు 15వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు వారి గురించి ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం విడ్డూరం అన్నారు. రైతులకు తప్పుడు హామీలు ఇచ్చి నెరవేర్చలేక పోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, మోతే జయపాల్ రెడ్డి, కోమండ్ల గోపాల్ రెడ్డి, మోతే పద్మనాభరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చిక నరసయ్య, మోటూరి రవి, కొడారి రవి, భూక్య వీరన్న, కట్ల సుదర్శన్ రెడ్డి, తాళ్ల పెల్లి రాంప్రసాద్, కందుల రాజిరెడ్డి, అల్లి రవి, పత్రి కుమారస్వామి, ప్రశాంత్, తుత్తూరు రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 05(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కల్యాణ లక్ష్మీ లబ్దిదారులకు ప్రభుత్వ విప్ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదివారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలోని వారి క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు చిత్తర్ల అనిల్, పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్ ,కోల మనోజ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వెల్మజాల గ్రామంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు ఆర్సీ, జనవరి 05(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య క్యాలెండర్ని ఆవిష్కరణ చేయడం జరిగింది.

## లక్ష డప్పులు - వెయ్యి గొంతుల కార్యక్రమానికి హుజూర్ నగర్ మండల కమిటీ ఎన్నిక



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి5,(తరంగాలు)** ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు,వెయ్యి గొంతుల కార్యక్రమానికి మండల కమిటీ నియామకానికి లక్ష డప్పులు వెయ్యి గొంతుల సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి ఆధ్వర్యం లో హుజూర్ నగర్ మండల కమిటీ అధ్యక్షులు గా నందిగామ గోపీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షులు గా నందిగామ సహదేవ్, ప్రధాన కార్యదర్శి గా మెరిగా కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మెరిగ శివ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు మేరిగ మట్టపల్లి, సూర్యాపేట జిల్లా ఎం ఆర్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి మదాసు గోపీ , క్రాంతి,నాగేంద్ర బాబు, అజయ్, వేణు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని





**-ఎమ్మెల్యే చేతుల మీదుగా డీసీసీబీ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ**

**హనుమకొండ ప్రతినిధి,05జనవరి,తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను కలిశారు.ఆదివారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టెస్కాబ్,డీసీసీ బ్యాంక్ నూతన సంవత్సర



క్యాలెండర్,డైరీనీ ఎమ్మెల్యే నాగరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పాక్స్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,56 డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందుకూరి పూర్ణ చందర్,రామంచ ఐలయ్య, రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు తెలంగాణ రైతుల అభివృద్ధికి అద్భుత అవకాశం





**-తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**
**-ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జంగ్గా క్షేత్రస్థాయి పర్యటన**
**-ఆయిల్ పామ్ హబ్ ఖమ్మం జిల్లా**

**ఖమ్మం,05జనవరి,తరంగాలు:** రైతుల అనుభవాలతో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ పెంచాలని,ఆయిల్ ఫెడ్ సిబ్బందితో సమీక్షా సమావేశంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆదేశించారు. ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రెండు రోజులు గా శని,ఆదివారాల్లో తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆయిల్ సిబ్బందితో కలిసి పర్యటించారు.ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం సత్యనారాయణపురం గ్రామంలో ఆదివారం ఆయిల్ పామ్ సాగులో భాగమైన అంతర్ పంటలు కోకో,వక్కాప్రాసెంగ్ యూనిట్,నర్సరీలను తెలంగాణ ఆయిల్ ఫెడ్ అధికారులతో కలసి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సందర్శించారు.ఆయిల్ పామ్ లో ఏయే పంటలు అంతర్ పంటలు వేసుకోవచ్చు. లాభదాయకంగా ఉండే రైతులకు నష్టం రాని పంటలు యేవేవి ఉన్నాయో తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటగా వేసే వక్కా మొక్కలు ఎకరానికి 220 మొక్కలను వేసుకోవచ్చునని ఆయిల్ పామ్ సాగు నిపుణులు రాజశేఖర్ రెడ్డి చైర్మన్ రాఘవ రెడ్డికి వివరించారు.ప్రారంభదశలో మునగ వేసుకోవచ్చని దానిని పెంచే విధానంపై కూడా అవగహన తెలంగాణలోని ఇతర జిల్లాల ఆయిల్ పామ్ సాగు రైతులకు వివరించాల్సిన అవసరం ఉందని



తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తన వెంట ఉన్న ఆయిల్ ఫెడ్ అధికారులకు సూచించారు. రైతును రాజు చేసేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకొని పనిచేస్తోందని చైర్మన్ రాఘవ రెడ్డి స్పష్టం చేశారు. దానిలో బాగంగానే వ్యవసాయరంగం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి ఎకకాలంలో 2 లక్షల రుణ మాఫీ,ఇపుడు రైతు భరోసా,కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద 12 వేలు అందిస్తూ రైతన్న నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆచరణలో చూపిస్తుందన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన రైతు బిడ్డ వ్యవసాయ రంగం విశేష అనుభవం ఉన్న తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయ మంత్రిగా ఉండడం కూడా తెలంగాణ రైతాంగంకు మేలు జరుగుతున్న విషయం తెలిసేందేనన్నారు.రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు పెరుగుతోందని నేడు ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ ద్వారా 8 లక్షలకు పైగా పామాయిల్ మొక్కలు అందుబాటులోకి తెచ్చామని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వివరించారు.రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెంచేందుకు ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ స్పెషల్ డ్రైవ్ చెపట్టిందని అందులో భాగంగానే క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నామని తెలిపారు. అంతర్ పంటలలో కోకో,దాసిన చక్కా,లవంగం, మునగ,ఇవి ఆంధ్ర బార్డర్ జిల్లా అయిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేస్తున్నారని ఇవే పంటలు తెలంగాణ ఇతర జిల్లాల్లో నేలలకు అనుకూలమా కాదా అన్నది కూడా భూసార పరిక్షలు,ఇతర విషయాలు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ తెలుసుకొని రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. పామాయిల్ రైతులకు ఆయిల్ ఫెడ్ సిబ్బంది క్షేత్రస్థాయితో అందుబాటులో వుండి రైతుల సమస్యలు, అనుమానాలను తొలగించి సాగు విస్తారణ పెంచాలని సూచించారు.ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులు రైతులకు కావాల్సిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆదేశించారు.ఆయిల్ పామ్‌లో అంతర్ పంటగా వేరుశనగ,కోకో,పత్తి,నాటుకోళ్ల పెంపకం, ఇతర అంతర్ పంటలను వేసుకొని అధిక ఆదాయం ఎలా పొందవచ్చునో ఖమ్మం రైతుల అనుభావాలను తెలంగాణ ఇతర జిల్లాల పామాయిల్ రైతులకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి,ప్రాజెక్ట్స్ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి,అశ్వారావు పేట ప్రాజెక్ట్ మేనేజర్ నాగాబాబు,మేనేజర్ కళ్యాన్ బాబు,డి.వో బాలక్రిష్ణ, రాజశేఖర్ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

**నర్సంపేట జనవరి 05 తరంగాలు:** రైతు భరోసా పై మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు సోమవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం మహేశ్వరం గ్రామం గురిజాల క్రాస్ రోడ్డులో ఉదయం 11 గంటలకు చేపట్టనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతన మెనూను అనుసరిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలి

**-మైనారిటీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా**





**వరంగల్, 05జనవరి, తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూను అనుసరిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం ఖిలా వరంగల్ మండలంలోని జక్కలొద్దిలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా జూనియార్ కళాశాల నిర్వహణ పరిస్థితులు,విద్యా విధానంపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.కళాశాల ప్రాంగణం,క్లాస్ రూమ్ లో శుభ్రంగా ఉంచుకునేలా ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ కు ఆదేశించారు.హాస్టల్ వంటశాల పరిశీలించి ఆదివారం పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్ తో పాటు పరీక్షా కిట్స్ ను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.అందుకు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం

**కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**





**కాజిపేట,05జనవరి,తరంగాలు:** రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయమని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు.ఆదివారం కాజీపేట మండలం మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని నూతన సంవత్సర డైరీని, క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ ఇనగాల చారిటబుల్ ట్రస్టు ద్వారా పేద పిల్లల చదువు కోసం ప్రతీ సంవత్సరం సంఘానికి 50 వేల రూపాయలను ఇస్తానని అన్నారు.అదేవిదంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు హనుమా రెడ్డి,చాడ సునీల్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,పద్మనాభ రెడ్డి,వసుంధర,సత్యనారాయణ రెడ్డి,రజనీకాంత్ రెడ్డి,మాజీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి, సంపత్ రెడ్డి,వరద రెడ్డి,తిరుమల రెడ్డి,సీతారాం రెడ్డి, రాం గోపాల్ రెడ్డి,సంజీవ రెడ్డి,కన్నా రెడ్డి,వీరా రెడ్డి, సుధీర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల దిక్సూచి టీఎస్ యుటిఎఫ్ డైరీ

-టీఎస్ యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణలో ఎంపీడీవో కిషన్




రాయపర్తి,జనవరి,తరంగాలు: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో,విద్యారంగ పరిరక్షణలో టీఎస్ యుటిఎఫ్ ఎంతో కృషి చేస్తుందని రాయపర్తి ఎంపీడీవో కిషన్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో టిఎస్ యుటిఎఫ్ డైరీ,వాల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ డైరీ ఉపాధ్యాయులకు ఎంతో దిక్సూచిగా ఉంటుందని,అనేక అంశాలతో డైరీని చక్కగా రూపొందించారని అన్నారు. విద్యారంగం పరిరక్షణకు,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని అన్నారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని విద్యార్థులకు మెరుగైన విద్యాభ్యాసాన్ని అందించి మంచి పౌరులుగా తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి వెంకటేశ్వర్ రావు,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గాయపడిన గీతా కార్మికుడిని పరామర్శించిన బొనగాని యాదగిరి గౌడ్




పర్వతగిగి, 05జనవరి,తరంగాలు: ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి జారిపడి గాయాలపాలైన గీతా కార్మికుడిని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనాగాని యాదగిరి గౌడ్ పరామర్శించారు. పర్వతగిరి మండలంలోని సోమారం గ్రామానికి చెందిన గడ్డం వెంకట నారాయణ గౌడ్ ఇటీవలే తాటిచెట్టు పై నుండి జారికింద పడి గాయాలు కాగా అతన్ని వరంగల్ ములుగు రోడ్ గార్డియన్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఆదివారం ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. గీతాకార్మికులకు ఇచ్చే ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డుపల్లి రఘుపతి,ఉదయ్ కుమార్,గౌడ సంఘం రాష్ట్ర నాయకులు నాగపురి వెంకటేష్ గౌడ్, మధుసూదన్ రాజు,సతీష్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంక రాజు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# కేయూ వాలీబాల్ జట్టు కెప్టెన్ గా ఉప్పరపల్లి క్రీడాకారిణి





వర్ధన్నపేట,05జనవరి, తరంగాలు: అంతర్ విశ్వ విద్యాలయాల మహిళా వాలీబాల్ పోటీలలో పాల్గొనే కాకతీయ మహిళా వాలీబాల్ జట్టుకు కెప్టెన్ గా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సుర అనుకావ్యంజలి ఎంపికైందని వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి కోచ్ జలగం రఘువీర్,ఉప్పరపల్లి పిఈటి బి వీరస్వామి తెలిపారు. ఈ అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలు తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు పట్టణంలో జెపిఆర్ విశ్వవిద్యాలయంలో ఈనెల 8 నుంచి 12వ తేదీ వరకు జరుగునట్లు తెలిపారు. అను కావ్యంజలి గతంలో కూడా బెంగళూరు, మిజోరం, ఒడిస్సా,కలకత్తాలలో జరిగిన వివిధ జాతీయ స్థాయి పోటీలలో కేరళ, తిరుపతిలో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. తన క్రీడా ప్రతిభతో కేయూ క్యాప్టెన్ గా ఎంపికైన అను కావ్యంజలిని తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు,కార్యదర్శి ఎన్.వి హనుమంత్ రెడ్డి,కేయూ క్రీడా కార్యదర్శి ప్రొఫెసర్ వై వెంకయ్య,కేయూ వాలీబాల్ శిక్షకులు సోమన్న, వెంకటస్వామి,ప్రిన్సిపల్ గోలి శ్రీలత,పిఈడి జ్యోతి, వరంగల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు,కార్యదర్శి జె రఘువీర్, ఉప్పరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వేణు,పిఈటి బి వీరస్వామి,గ్రామస్థులు అభినందించారు.

# వ్యాపార సవాళ్లను అధిగమించేందుకు 'స్కిల్స్‌ఫియర్' శిక్షణా శిబిరం



హైదరాబాద్, జనవరి5,తరంగాలు : వ్యాపార రంగంలో నూతన అవకాశాలను అన్వేషిస్తూ, నెట్‌వర్కింగ్‌తో విజయాన్ని సాధించేందుకు వీ వైశ్య సంస్థ ప్రత్యేకంగా కౌండిన్య, వసిష్ట చాప్టర్లను ఉద్దేశించి నిర్వహించిన 'స్కిల్స్‌ఫియర్' శిక్షణా శిబిరం ఆదివారం సోమాజిగూడలోని హోటల్ ది పార్క్‌లో అట్టహాసంగా జరిగింది. గ్లోబల్ ప్రెసిడెంట్ సువర్ణ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, రాష్ట్ర, జాతీయ స్థాయి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ శిక్షణా శిబిరం వ్యాపార అభివృద్ధికి సంబంధించి అంతర్గత నైపుణ్యాలను పెంచడమే కాకుండా, నెట్‌వర్కింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. శిక్షణ కార్యక్రమాన్ని ప్రసిద్ధ వ్యాపార శిక్షకులు సంతోష్ మరియు అజయ్ సమర్థవంతంగా నిర్వహించారు. వారు వ్యాపారంలో ఎదురయ్యే సమస్యలను క్రియేటివ్‌గా అధిగమించేందుకు విలువైన సూచనలు అందించడమేకాకుండా, టెక్నాలజీ వినియోగం, మార్కెటింగ్ వ్యూహాలు, డిజిటల్ వృద్ధిపై వివరించారు. సంబంధాల నిర్మాణం ద్వారా వ్యాపార శక్తిని ఎలా విస్తరించాలో ప్రాక్టికల్ గైడెన్స్ ఇచ్చారు. ఈ శిబిరంలో కౌండిన్య, వసిష్ట పీఎస్టీ లు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను పంచుకుని, ఈ శిక్షణతో కొత్త ఉత్సాహం లభించిందని, ఇక్కడ పొందిన జ్ఞానం తమ వ్యాపార విజయానికి ప్రధాన బలం అవుతుందని అభిప్రాయపడ్డారు. గ్లోబల్ ప్రెసిడెంట్ సువర్ణ కుమార్ మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమం సభ్యుల నైపుణ్యాలను ఒక మెట్టుపైకి తీసుకువెళ్తుందని, వ్యక్తిగత, వృత్తి లక్ష్యాలను చేరుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇది ప్రతి సభ్యుడికీ మార్గదర్శకంగా నిలుస్తుందని ఉద్ఘాటించారు. కార్యక్రమం చివర్లో పాల్గొన్న సభ్యులకు ధ్రువపత్రాలు అందజేసి, నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించి, సభ్యుల అభివృద్ధికి దోహదపడతామని వెల్లడించారు. వివిధ వ్యాపార వర్గాలకు చెందిన సభ్యులు ఆహ్లాదకర వాతావరణంలో నెట్‌వర్కింగ్‌ను మరింత బలోపేతం చేసుకుంటూ శిబిరాన్ని విజయవంతం చేశారు. స్కిల్స్‌ఫియర్ కార్యక్రమం ప్రతి ఒక్కరిలో విశ్వాసం, విజ్ఞానం, ఆత్మవిశ్వాసాన్ని నింపిన గొప్ప వేదికగా నిలిచింది.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే



-సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు

సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 5(తరంగాలు) విద్యారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకొని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీ ఎం ఎస్ టి ఏ) సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సావిత్రిభాయి పూలె అవార్డ్స్ -2025 ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాళ్లకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అన్నారు. తొలి మహిళా ఉధ్యాయురాలిగా ఆమె జీవితం అందరి ఆదర్శనీయమని అన్నారు. మహిళల చైతన్యంతోనే సమాజంలో పూర్తిస్తాయి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మహిళలు అన్నిరంగాలలో రానించాలని సావిత్రిబాయి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. మహిళలను విద్యావంతులను చేయాలన్న మహాత్మా జ్యోతిరావ్ పూలే గొప్ప ఆలోచనతో ముందుగా తన సతీమణి నే చదివించి ఉపాధ్యాయురాలిని చేశాడని, అయన మార్గంలోనే సావిత్రి బాయి ఎంతోమంది మహిళలను చైతన్య వంతుల్ని చేసిందని కొనియాడారు. ఇంటిని చక్కదిద్దినట్టే సమాజాన్ని చక్కదిద్దడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అటువంటి మహిళా ఉపాధ్యాయురాళ్లను సత్కరించుకోవడం గొప్ప విషయమని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టిన మోడల్ స్కూల్ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది ఇటువంటి కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వంచుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సి పూల రవీందర్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నర్సింహ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు దామెర శ్రీనివాస్, రాధాకృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, సౌజన్య, పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్.ఎం. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ

**-క్యాలెండర్ ఆవిష్కరణలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహ**



**హైదరాబాద్,05 జనవరి,తరంగాలు:** ఏఐటీయూసీ ఎన్.హెచ్.ఎం. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ క్యాలెండర్ 2025 ను ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహ ఆవిష్కరించారు. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్.హెచ్.ఎం) లో గత 25 సంవత్సరాలుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరి లో కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు గతంలో తీవ్ర అన్యాయాన్ని చేశాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.బాలరాజు విమర్శించారు.ఆదివారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం కాంట్రాక్ట్ ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ కనీస వేతనాలు అమలు పరచాలని ఉన్నప్పటికీ దానిని గతంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా రాష్ట్రంలో ఉన్న వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని భవిష్యత్తులో వీరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఎన్.హెచ్.ఎం. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్. హెచ్.ఎం కాంట్రాక్టు సిబ్బందికి జరిగిన అన్యాయంపై గతంలో అనేక పోరాటాలు నిర్వహించటం ద్వారా వారి సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ వేసి సమస్యలను పరిష్కరిస్తామని గతంలో ఉన్నటువంటి అధికారులు తెలియజేశారని ఎన్.హెచ్.ఎం.డైరెక్టర్ ఆర్.వీ.కర్ణన్ వారి సమస్యలపై దృష్టి సారించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల సమస్యలపై చర్చించి న్యాయం చేయాలని కోరారు. యూనియన్ ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జ్యోతి, ఎన్.హెచ్.ఎం.రాష్ట్ర నాయకులు మంగలపాటి సుమన్, కవిత, ఉప్పలయ్య, నరసింహ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ లో "సేవ్ ఫార్మసీ & సర్జికల్" ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ 05 జనవరి,తరంగాలు:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ అంబీర్ చెరువు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సేవ్ ఫార్మసీ & సర్జికల్" ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, టిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు స్వామి, జస్వంత్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మనుమయ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన దంతోజు ప్రభాకరా చారి



**మహేశ్వరం నియోజకవర్గం 05 జనవరి,తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం విశ్వకర్మ మనుమయ సంఘం రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు ఆదిమూలం వెంకటాచారి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం మనుమయ సంఘంలో గతంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఇప్పుడు మహేశ్వరం నియోజకవర్గం మనుమయ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దంతోజు ప్రభాకరాచారి అలాగే ప్రధాన కార్యదర్శిగా కాసోజు బాలిశ్వరాచారి, ఉపాధ్యక్షుడుగా వడ్ల చంద్రమౌళి చారి,ప్రచారకార్యదర్శిగా వడ్ల మోహన చారి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజవర్గంలో మనుమయుల ఐక్యత మరియు మనుమయ సంఘం అభివృద్ధి చెందే దిశగా,అందరినీ కలుపుకుపోతూ ముందుకు సాగుతామని వారు తెలిపారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరోమారు గెలిపించాలి.



**-టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి కొండ నాగమల్లయ్య.**

**-టీఎస్ యుటిఎఫ్ 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ.**

**తొర్రూరు 05 జనవరి,తరంగాలు:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపిద్దామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి కొండ నాగమల్లయ్య అన్నారు. టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ అధ్యక్షతన జడ్.పి.హెచ్.ఎస్ తొర్రూరు పాఠశాల ఆవరణంలో టీఎస్ యుటిఎఫ్ 2025 నూతన డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం మరో మారు నర్సిరెడ్డి ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని తెలంగాణలో 5,8 తరగతులలో నో డిటెన్షన్ విధానాన్ని రద్దు పరచవద్దని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కొండ నాగమల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐటీ స్లాబ్ రేట్లు తగ్గించాలని సేవింగ్స్ పరిధి పెంచాలని సిపిఎస్ రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని పిఆర్సి నివేదిక చెప్పించుకుని వెంటనే అమలు చేయాలని సమ్మె చేస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్, మండల ఉపాధ్యక్షులు మల్లయ్య, చైతన్య, కోశాధికారి యాకేందర్, కార్యదర్శులు రాయలు, శంకర్ సభ్యులు మహేందర్, మహేష్, పల్లవి స్రవంతి, విజయ, నాగు మీరా, రంజిత్, యాకూబ్, లింగరాజు, నరసయ్య, వెంకటేశ్వర్లు, యాకయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ కి ఆంగ్ల నూతన సంవత్సరం 2025 శుభాకాంక్షల వెల్లువ



**శేరిలింగంపల్లి 05 జనవరి,తరంగాలు:** ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీ వాసులు తిరుపతి రావు, సింహాచలం, బీమరావు, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, అప్పారావు, కేశవరావు, రెడ్డి మోహన్,పొలయ్య, వడ్ల చారి, ప్రేమ్ రాజు, రాము, రవి కుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు మరియు విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ 2025 ఆంగ్ల నూతనసంవత్సర కాలంలో మీరు నిత్యనూతన ఉత్సహాం తో, చిరునవ్వుతో ఉండాలని , మీ జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని, మీరు చేయబోయే ప్రతీ కార్యం లో మీకు విజయం సిద్ధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ?మీకు? మీ కుటుంబసభ్యులకు 2025 ఆంగ్ల ?నూతన సంవత్సర శుభాకంక్షాలు తెలియచేస్తున్నాను అని పి ఎస్ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.

# నేటి యువత వారి వాయిస్ ని వినిపించడానికి యంగ్ ఇండియా కె బోల్ సీజన్ 5 కార్యక్రమం గొప్ప అవకాశం

**హైదరాబాద్ 05 జనవరి,తరంగాలు:** డీసీసీ రంగారెడ్డి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె.నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమాన్ని ఉద్దేశించి జక్కిడి శివ చరణ్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి ఈ కార్యక్రమ ఇంచార్జ్ నీతు రామచంద్రన్ మాట్లాడుతూ నేటి యువత వారి వాయిస్ ని వినిపించడానికి యంగ్ ఇండియా కె బోల్ సీజన్ 5 కార్యక్రమం గొప్ప అవకాశం అని అన్నారు.

ఈ పోటీలో గెలుపొందిన వారికి యూత్ కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్ గా అవకాశం కల్పించబడును

ఈ పోటీలో మూడు కేటగిరీలుగా ఉంటాయి

1) స్పీచ్



2) డిబేట్

3) రీల్స్ చేయడం

ఈ ఒక్కొక్క కేటగిరీలో గెలుపొందిన వారికి నేషనల్ లో మొదటి బహుమతి క్రింద 50 వేయిలు రెండొవ బహుమతి క్రింద 40 వేయిలు మూడోవ బహుమతి క్రింద 25 వేయిలు, మహిళలకు ప్రత్యేక బహుమతి క్రింద 40 వేయిలు ఇవ్వబడునని తెలిపారు. రాష్ట్ర స్థాయి లెవెల్ వచ్చేసరికి మొదటి బహుమతి క్రింద 10 వేయిలు రెండవ బహుమతి క్రింద 7500 రాష్ట్రస్థాయిలో మహిళలకు ప్రత్యేక బహుమతి క్రింద 7500 రూపాయలు ఇవ్వబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే యువతి యువకులందరరు విత్ ఐవైసీ అఫ్ వై ఐ కె బి వెబ్ సైట్ ద్వారా లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకొని పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికాంత్ గౌడ్ గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి , లక్ష్మీకాంత్ రెడ్డి నాగార్జున , ఉపాధ్యక్షులు సాయి నికేష్ గౌడ్ , దయా సాగర్ రెడ్డి, రాష్ట్ర,జిల్లా,నియోజక వర్గాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## మెంటల్ ఎక్కే ఫీచర్లతో మరో సూపర్ కారు రిలీజ్ చేసిన కియా.. బుకింగ్స్ ఓపెన్..!

భారతదేశంలో కియా సిరోస్ లాంచ్ తన ఎస్‌యూవీ లైనప్‌లో సోనెట్, సెల్టోస్ వంటి వాటి సరసన సిరోస్ కూడా చేరింది. ఈ కారు ముఖ్యంగా టాటా నెక్సాన్, మారుతి బ్రెజ్జా, హ్యుందాయ్ వెన్యూ వంటి వాటికి పోటీగా లాంచ్ చేశారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కియా సిరోస్‌ను రూ.25,000 టోకెన్ మొత్తంతో బుక్ చేసుకునే సదుపాయం అందుబాటులో ఉంది. భారతదేశంలోని కియా షోరూమ్స్‌తో పాటు కియా అధికారిక వెబ్ సైట్ ద్వారా ఈ కారు బుకింగ్ చేయవచ్చు. ఈ కారు ధర ఫిబ్రవరి 1న ధరలు వెల్లడిస్తారు. అలాగే మార్చి నెల నుంచి సిరోస్ ఎస్‌యూవీల డెలివరీని ప్రారంభించనుంది. సిరోస్ ఎస్‌యూవీ ధర భారత మార్కెట్‌లో రూ. 10 లక్షల నుండి (ఎక్స్-షోరూమ్) ఉండే అవకాశం ఉంది. కియా సిరోస్ ఎస్‌యూవీ ఆరు వేరియంట్లలో లభ్యం కానుంది. వీటిలో హెచ్‌టీఎక్స్, హెచ్‌టీఎక్స్ ప్లస్, హెచ్‌టీఎక్స్ ప్లస్ ఆప్షనల్, హెచ్‌టీకే, హెచ్‌టీకే ఆప్షనల్, హెచ్‌టీకే ప్లస్ వేరియంట్స్‌లో



వినియోగదారులు ఈ కారును కొనుగోలు చేయవచ్చు. ఈ ఎస్‌యూవీ ఎనిమిది సింగిల్ టోన్ ఎక్స్‌టర్నల్ కలర్ ఆప్షన్స్‌లో అందుబాటులో ఉంటుంది. సిరోస్ కారు లాంచ్ సమయంలో ఫ్రాస్ట్ బ్లూ థీమ్‌తో లాంచ్ చేశారు. కియా సిరోస్ ఇంటీరియర్ బ్లాక్, గ్రే డ్యూయల్-టోన్ థీమ్‌తో మట్టే ఆరెంజ్ యాక్సెంట్లతో వస్తుందని తెలుస్తుంది. కియా సిరోస్ కారు 30 అంగుళాల ట్రినిటీ పనోరమిక్ డ్యూయల్-స్క్రీన్ సెటప్‌తో వస్తుందని అంచనా వేస్తున్నారు. కియా సిరోస్ టచ్ ఇన్ఫోటైన్మెంట్ డిస్ ప్లే, ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంటాయి. అలాగే వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, ముందు, వెనుక వరుసల్లో వెంటిలేటెడ్ సీట్లు, స్లైడింగ్, రిక్లైనింగ్ రెండవ వరుస సీట్లు, వైర్ లెస్ ఛార్జర్, ట్విన్ యూఎస్‌బీ పోర్ట్‌లతో ఈ కారును లాంచ్ చేశారు. ఈ ఎస్‌యూవీ కారు డ్యూయల్ పేన్ పనోరమిక్ సన్‌రూఫ్‌తో రావడంతో యువతను అమితంగా ఆకర్షిస్తుంది. భద్రత పరంగా కూడా కియా అనేక ఫీచర్లతో సిరోస్‌న్ని ప్యాక్ చేసింది. లేన్ కీప్ అసిస్ట్‌లతో సహా 16 అధునాతన అనుకూల లక్షణాలతో 2వ ఏడీఏఎస్ జాబితాలో అగ్రస్థానంలో ఉంది.

## ఎస్బీఐ నుంచి రెండు కొత్త డిపాజిట్ పథకాలు

**న్యూఢిల్లీ**

దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) కొత్త రెండు డిపాజిట్ పథకాలను ఆవిష్కరించింది. బ్యాంకింగ్ వ్యవస్థలో తగ్గుతున్న డిపాజిట్ల నేపథ్యంలో వీటిని అందుబాటులోకి తెచ్చినట్టు స్పష్టమవుతోంది. హర్ ఘర్ లఖ్‌పతి, ఎస్‌బిఐ ప్యాట్రన్స్ పేరుతో కొత్త డిపాజిట్ పథకాలను ఆవిష్కరించామని ఎస్బీఐ ఛైర్మెన్ సిఎస్ శెట్టి తెలిపారు. బ్యాంక్ ఖాతాదారులు పొదుపు చేసిన డబ్బులు వృద్ధి చెందడంతో పాటు, ఆర్థికంగా వారికి వెసులుబాటు ఉండేలా ఈ పథకాలను రూపొందించామన్నారు. హర్ ఘర్ లఖ్‌పతి రికరింగ్ ప్లాన్‌లో రూ.1లక్షతో పాటు తదుపరి లక్ష హెచ్చింపుల్లో చేసే ప్రీకాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. రికరింగ్ డిపాజిట్లకు కనీస కాలావధి 12 నెలలు కాగా, గరిష్ఠ వ్యవధి 120 నెలలుగా ఎస్‌బిఐ నిర్ణయించింది. ఎస్‌బిఐ ప్యాట్రన్స్ ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకం. వయో వృద్ధులకు ఉపయోగ పడేలా ఈ పథకాన్ని రూపొందించారు. వీటిపై కనీస వడ్డీ రేటు 6.5 శాతంగా ఉంది.

## మరో వీఆర్ఎస్ వద్దు

**-హెచ్చరించిన బీఎస్ఎన్ఎల్ ఈయూ**

**- కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లనే ఈ సంక్షోభం**

**న్యూఢిల్లీ**

మరో దఫా స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని (వీఆర్ఎస్) అమలు చేయడం వల్ల బీఎస్ఎన్ఎల్ పూర్తిగా నిర్వీర్యమై పోతుందని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) హెచ్చరించింది. ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలు ఏమైనా వుంటే వెంటనే వాటిని ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, బీఎస్ఎన్ఎల్ యాజమాన్యాన్ని కోరింది. వారు అనుసరించే విధానాల వల్లనే బీఎస్ఎన్ఎల్‌లో సంక్షోభం నెలకొంటోందని విమర్శించింది. ప్రయివేటు రంగ వ్యక్తులకు అనుకూలంగా వుండేలా బీఎస్ఎన్ఎల్‌ను ఒక పద్ధతి ప్రకారం నాశనం చేసేందుకు దారి తీసేలా విధానాలను అనుసరిస్తున్నారని యూనియన్ విమర్శించింది. ఈ మేరకు సంస్థ ఛైర్మెన్, ఎండీలకు యూనియన్ లేఖ రాసింది. ఫైబర్ టు ది హోమ్ (ఎఫ్‌టీటీహెచ్) కనెక్షన్లను ఇవ్వడానికి, నిర్వహించడానికి తృతీయ పక్షాలను ఉపయోగించుకోవడానికి సిబ్బంది కొరత అని చెబుతున్నారని, మరోవైపు సంస్థకు నష్టాలు రావడానికి అధికంగా వున్న సిబ్బందే కారణమని చెబుతున్నారని ఇలా యాజమాన్యం ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోందని విమర్శించింది. ప్రయివేటు టెలికం కంపెనీలు 5జి సేవలను అందిస్తుండగా, ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్‌కు 4జీ సేవలను అమలు చేయడంలో కూడా నిరవధికంగా జాప్యం జరుగుతోందని విమర్శించింది.

## వరుసగా రెండోసారి.. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఆస్ట్రేలియా

పదేండ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని గెచుకున్న ఆస్ట్రేలియా.. వరుసగా రెండో సారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరింది. జూన్‌లో జరిగే ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ వేదికగా గద కోసం పోరాడనున్నాయి. రెండేండ్ల క్రితం జరిగిన ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా ట్రోఫీని ముద్దాడింది.కాగా, సిడ్నీ వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చివరి మ్యాచ్‌లో ఆసీస్ ఘన విజయం సాధించింది. భారత్ విధించిన 162 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ అలవోకగా ఛేదించింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా (41), కొన్‌స్టాస్ (22) భారత బౌలర్లపై తొలి నుంచే ఎదురుదాడికి దిగారు. దూకుడుగా ఆడుతూ లక్ష్యాన్ని తగ్గించేకు ప్రయత్నించారు. వారిద్దరూ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్, స్టీవ్ స్మిత్ ఆకట్టుకోలేకపోయారు. అయితే ట్రావిస్ హెడ్ (34), వెబ్‌స్టర్ (39) మరో వికెట్ పడకుండా అడ్డుకున్నారు. ఆచితూచి ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చారు. దీంతో పదేండ్ల



తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1 తేడాతో గెలుపొందింది. 2016-17 నుంచి 2022-23 మధ్య నాలుగుసార్లు భారత్ ఈ ట్రోఫీని సొంతం చేసుకున్నది. ఇప్పుడు బీజీటీ సిరీస్‌లో ఓడింది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియాకు ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఆశలు గల్లంతయ్యాయి. 2023-25 డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్‌కు ఇదే చివరి మ్యాచ్. సిరీస్‌లో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిపోయింది. దీంతో 2021, 2023లో డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరిన భారత్ ఈసారి అర్హత సాధించలేకపోయింది.

## ఆర్సీబీ బ్యాటర్ ఊచకోత.. ఈసారి కోహ్లీ టీమ్‌కు కప్ గ్యారెంటీ

ఆర్సీబీ జట్టు బ్యాటర్లకు పెట్టింది పేరు. ఇప్పటిదాకా ఐపీఎల్‌లో ఒక్కసారి కూడా ట్రోఫీ నెగ్గకపోయినా ఆ టీమ్ ప్లేయర్లు బ్యాటింగ్ విధ్వంసాల్లో ఎన్నోసార్లు వార్తల్లో నిలిచారు. మరోమారు ఆ టీమ్ బ్యాటర్ ఒకరు ఊచకోతతో అందరి దృష్టి ఆకర్షించాడు. అతడే టిమ్ డేవిడ్. బిగ్‌బాష్ లీగ్‌లో సంచలనం ఇన్నింగ్స్‌తో మెరిశాడీ పించ్ హిట్టర్. ఊచకోతకు నయా డెఫినిషన్ చెబుతూ విధ్వంసక బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఫోర్లు, సిక్సులతో స్టేడియాన్ని ముంచెత్తాడు. తనకు బౌలింగ్ చేయాలంటేనే భయపడేలా చేశాడు.

అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టిమ్ డేవిడ్ రెచ్చిపోయి బ్యాటింగ్ చేశాడు. 28 బంతుల్లోనే 68 పరుగులు చేశాడు. ఇందులో 3 బౌండరీలతో పాటు 6



భారీ సిక్సులు ఉన్నాయి. 221 స్ట్రైక్ రేట్‌తో అతడి బ్యాటింగ్ సాగింది. దీన్ని బట్టే అతడు ఎంతలా చెలరేగాడో అర్థం చేసుకోవచ్చు. అతడి దెబ్బకు అడిలైడ్ సంధించిన 187 పరుగుల లక్ష్యం కూడా చిన్నబోయింది. ఈ టార్గెట్‌ను 8 బంతులు ఉండగానే హోబర్ట్ అందుకుంది. స్టన్నింగ్ నాక్‌తో అందర్నీ అలరించిన డేవిడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా, ఇటీవల జరిగిన ఐపీఎల్-2025 మెగా ఆక్షన్‌లో ఆర్సీబీకి అమ్ముడుబోయాడు టిమ్ డేవిడ్. అతడి ఊపు చూస్తుంటే కోహ్లీ టీమ్‌కు ఈసారి కప్ అందించేలా ఉన్నాడని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు.

# స్పోర్ట్స్

## ఆ ఒక్క తప్పుతో కెరీర్ నాశనం.. డివిలియర్స్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



వరుస వైఫల్యాలతో విమర్శలు మూటగట్టుకుంటున్నాడు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. ఒకే తరహా బంతులకు వికెట్ అప్పగిస్తూ అందరికీ సాఫ్ట్ టార్గెట్‌గా మారాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 9 ఇన్నింగ్స్‌ల్లో ఆఫ్ స్టంప్‌కు ఆవల వెళ్తున్న బంతుల్ని వెంటాడి ఔట్ అయ్యాడు. టెక్నిక్, ఫుట్ మూమెంట్‌లో మార్పులు చేసుకోకపోవడం, కాన్ఫిడెన్స్ దెబ్బతినడంతో అతడు భారీ స్కోర్లు బాదలేకపోతున్నాడు. దీంతో జట్టు మీద భారం పడుతోంది. టీమ్ సిరీస్ కోల్పోవడానికి బిగ్ రీజన్స్‌లో కోహ్లీ ఫెయిల్యూర్ కూడా ఒకటి. అందుకే అతడిపై ముప్పేట దాడి జరుగుతోంది. తాజాగా అతడిపై సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. కింగ్ చేజేతులా కెరీర్ నాశనం చేసుకుంటున్నాడని అన్నాడు. మైండ్ రీసెట్ చేసుకోకపోవడం, ప్రతి బంతిపై ఫోకస్ చేయలేక కష్టాలు కొనితెచ్చుకుంటున్నాడని చెప్పాడు.

**అదే బలం, అదే బలహీనత!**


'విరాట్ కోహ్లీ తన మైండ్‌ను రీసెట్ చేసుకోవాలి. ఏయే తప్పులు చేస్తున్నాడో గ్రహించి సరిదిద్దుకోవాలి. ఏ బౌలర్ బౌలింగ్ చేస్తున్నాడు అనేది మర్చిపోవాలి. బ్యాటర్లకు ప్రతి బాల్ ముఖ్యమే. సింగిల్ తర్వాత మళ్లీ రీసెట్ చేసుకుంటూనే ఉండాలి. ఒక బాల్ ఆడేసి.. తర్వాతి దానికి సిద్ధమవ్వాలి. కోహ్లీకి యుద్ధం అంటే చాలా ఇష్టం. ఎవ్వరితో పోటీపడమన్నా రెడీ అయిపోతాడు. అయితే అదే అతడి బలం, అదే బలహీనతగానూ మారిపోయింది. ఆసీస్‌తో టెస్ట్ సిరీస్‌లో అతడు పలు గొడవలతో వార్తల్లోకి ఎక్కాడు. ఫామ్‌లో లేని టైమ్‌లో అనవసర ఫైట్స్‌లో తలదూర్చడం సరికాదు. అలాంటి వాటికి దూరంగా ఉండాలి. ప్రతి బాల్ మీద ఫోకస్ చేయాలి. అదే కోహ్లీ చేయలేకపోతున్నాడు. అతిగా ఇన్వాల్వ్ అవ్వడం కూడా అతడు చేస్తున్న మరో తప్పు' అని డివిలియర్స్ స్పష్టం చేశాడు.




## షాహిద్ కపూర్ 'దేవా' టీజర్ రిలీజ్

పూజ హెగ్డే, పావేల్ గులాటి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. షాహిద్ రూత్‌లెస్ పోలీస్‌గా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ టీజర్‌ను మీరు చూసేయండి. బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవా . బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రూపొందుతుండగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.

## సినిమాలు చేయకుండా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న సామ్



సమంత ఎక్కడుంటే అక్కడ సంచలనమే. కొన్నేళ్ళ కింది వరకు సౌత్‌తో సెన్సేషన్స్ క్రియేట్ చేసిన ఈ భామ.. ఇప్పుడు బాలీవుడ్‌లో అదే పని చేస్తున్నారు. చేసింది రెండు సిరీస్‌లే అయినా.. అక్కడి టాప్ హీరోయిన్లకి సైతం చెమటలు పట్టిస్తుంది. పనిలో పనిగా తన పర్ఫార్మెన్స్ ప్లస్ గ్లామర్ షోతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు ఈ భామ. ఈ మధ్యే విడుదలైన సిటాడెల్ సిరీస్ రివ్యూస్‌తో పని లేకుండా వ్యూస్ పరంగా దూసుకుపోతుంది. దానికి మెయిన్ రీజన్ సమంత. ఈ సిరీస్‌లో ఆమె యాక్షన్ సీక్వెన్సులు ఏ రేంజ్‌లో చేసారో.. బోల్డ్ షోలోనూ రెచ్చిపోయారుమరీ ముఖ్యంగా సమంత, వరుణ్ ధావన్ లిప్ లాక్ సీన్స్‌తో సోషల్ మీడియా తగలబడింది ఆ మధ్య. దానికి తోడు యాక్షన్ సీన్స్ అదే రేంజ్‌లో హైలైట్ అయ్యాయి. సిటాడెల్ తర్వాత సమంత పేరు బాలీవుడ్‌లో మరింత మార్మోగుతుంది. ఈ సిరీస్ తర్వాత సినిమా ఆఫర్స్ వస్తున్నా.. అమ్మడి చూపు మాత్రం కేవలం వెబ్ సిరీస్‌లపైనే ఉంది. రాజ్ డిజే ప్రొడక్షన్‌లోనే రక్త్ బ్రహ్మాండ్‌లో స్యామ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటు యాక్షన్.. అటు గ్లామర్‌తో ముంబై మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుంటున్నారు సమంత. సినిమాలు చేసినా చేయకపోయినా సమంత మాత్రం ఎప్పుడూ ట్రెండింగ్‌లోనూ ఉంటూ వస్తున్నారు. ఇప్పుడు కూడా ట్విట్టర్ అంతా స్యామ్ పేరే వినిపిస్తుంది. ఆమె ఒక్క ఫోటో పెట్టినా.. ఒక్క పోస్ట్ పెట్టినా రోజంతా ట్రెండింగ్ అవుతూనే ఉంటారు. సమంతకు ఉన్న క్రేజ్‌కు ఇది నిదర్శనం.

## హాట్ లుక్‌లో పొలిమేర నటి కామాక్షి భాస్కర్ల..

### ట్రెండింగ్‌లో స్టిల్స్

పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల . ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకుంటోంది. పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.





## బాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతున్న రష్మిక..

హీరోయిన్ రష్మికా మందన్నా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ బ్యూటీ కెరీర్ లో రానున్న తొలి హారర్ మూవీ థామా. ఈ సినిమాలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తున్నారు. హారర్ మూవీ వంజ్య హిట్ కొట్టిన దర్శకుడు ఆదిత్యా సర్పోత్తా సినిమాకు దర్శకుడు. ఇబాలీవుడ్ నిర్మాత దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈసినిమా గతేడాది విడుదలైంది. తొలి షెడ్యూల్ ను ముంబైలో జరిపారు. సెకండ్ షెడ్యూల్ ను గతేడాది విడుదలైంది. తొలి షెడ్యూలన్ ముంబైలో జరిపారు. ఇప్పుడు సెకండ్ షెడ్యూల్ మళ్లీ స్టార్ట్ చేస్తున్నారు. థామా చిత్రీకరణ కోసం ఢిల్లీ వెళ్తున్నట్లు ఇన్ స్టా వేదికగా షేర్ చేశారు ఆయుష్మాన్ ఖురానా. ఇక మొన్నటి వరకు న్యూఇయర్ వేడుకలలో బిజీగా ఉన్న రష్మిక.. ఇప్పుడు ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తో సికిందర్ సినిమాలో నటిస్తుంది. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అలాగే విక్కీ కౌశల్ తో ఛావా చిత్రంలో నటిస్తుంది. సికందర్ సినిమా ఈ ఏడాది ఈద్ కు.. ఛావా మూవీ ఫిబ్రవరిలో విడుదల కానున్నాయి. అలాగే హిందీలో రష్మిక నటించిన మూడు చిత్రాలు రిలీజ్ కానున్నాయి.

## బాలకృష్ణ 'డాకు మహారాజ్' ట్రైలర్ రిలీజ్




నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ . వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌లో బాలయ్య డాకు మహారాజ్ పాత్రతో పాటు నానాజీ అనే డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ వోల్టేజీతో ఉన్న ఈ ట్రైలర్ చూస్తుంటే బాలయ్య మరో హిట్ కొట్టబోతున్నాడని తెలుస్తుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**